మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

రంగారెడ్డి | బుధవారం | 08-10-2025 | సంపుటి : 14 | సంచిక :122 | పేజీలు :8 | వెల : 3 రూ

RangaReddy | Wednesday | 08-10-2025 | Volume :14 | Issue:122 | Pages:8 | Cost : 3

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ లోగో ఆవిష్కరణ..

**హైదరాబాద్, అక్టోబర్ 07 (నమస్తే హైదరాబాద్)** సాంస్కృతిక వారసత్వం, సంచార జాతుల ప్రజలు ఉండే ప్రాంతంలో సమ్మక్క %-% సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పడుతుందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. అత్యుత్తమ రీసెర్చ్ యూనివర్సిటీగా సమ్మక్క %-% సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ నిలుస్తుందని.. ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు.. మంగళవారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ధర్మేంద్ర ప్రధాన్ సమ్మక్క %-% సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ లోగోను ఆయన ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. సమ్మక్క %-% సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ "జ్ఞానం పరమం ధ్యాయం" అనే నినాదంతో, ఇది అనువర్తిత, పరిశోధన, ఆవిష్కరణ-ఆధారిత విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. యూనివర్సిటీ ద్వారా చాలా విషయాలు వెలుగులోకి తేవచ్చని ధర్మేంద్ర ప్రదాన్ చెప్పుకొచ్చారు. తెలుగు, హిందీ, మరాఠీతో సహా లోకల్ ట్రైబల్ భాషలను మెరుగు పరచవచ్చని వెల్లడించారు. తెలంగాణలోని

2లో







**హైదరాబాద్, అక్టోబర్ 07 (నమస్తే హైదరాబాద్)** జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు అయ్యింది. మధురా నగర్ పోలీస్ స్టేషన్‌లో జూబ్లీహిల్స్ ఎన్నికల అధికారి రజినీకాంత్ రెడ్డి నవీన్ యాదవ్‌పై ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు నవీన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా నవీన్ యాదవ్ ఓటర్ కార్డులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.
దీన్ని ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి చర్యగా భావించిన ఎన్నికల సంఘం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నవీన్ యాదవ్ మీద బీఎన్ఎస్ 170, 171, 174తో పాటు ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద కేసు నమోదు అయ్యింది. ఎన్నికల సంఘం నిబంధనల ఉల్లంఘనల మీద అధికారుల సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది.అయితే.. జూబ్లీహిల్స్ ఉ పఎన్నికకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు అవ్వడం కాంగ్రెస్‌కు భారీ దెబ్బగా చెప్పుకొవచ్చు. నవీన్ యాదవ్‌ను జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా అనుకున్నట్లు రాజకీయా వర్గాల్లో వార్తలు కూడా వినిపించాయి. ఈ నేపథ్యంలో నవీన్ యాదవ్‌పై కేసు నమోదు అవ్వడం చర్చనీయాంశంగా మారింది. అయితే తాజాగా.. ఎన్నికల సంఘంకు ఎంపీ రఘునందన్ రావు, నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్‌లో ఓటర్ కార్డులు అందజేస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ జరిపిన ఎన్నికల సంఘం.. నవీన్ యాదవ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## పార్టీ గుర్తింపుపై హైకోర్టును ఆశ్రయించిన తీన్మార్ మల్లన్న

**హైదరాబాద్, అక్టోబర్ 07 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ పార్టీ గుర్తింపు, గుర్తుపై హైకోర్టులో మల్లన్న పిటిషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు కల్పించాలని పిటిషనర్ నవీన్ కోరారు. ఈ పిటిషన్‌పై ఈరోజు (మంగళవారం) హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ అభ్యర్ధనను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కాగా.. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు, రాజ్యాధికారం లక్ష్యంగా ఇటీవల తెలంగాణ రాజ్యాధికార పార్టీని తీన్మార్ మల్లన్న స్థాపించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 17న తాజ్ కృష్ణ హోటల్‌లో పార్టీని స్థాపించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో రూపొందించారు. జెండా మధ్యలో పిడికిలి బిగించిన చేయితో పాటు కార్మిక చక్రం, వరి కంకులు ఉన్నాయి. జెండాపై భాగంలో ఆత్మగౌరవం, అధికారం, వాటా నినాదాలను రాశారు. పిడికిలి కింది భాగంలో పార్టీ పేరును ముద్రించారు.అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని న్యాయస్థానాన్ని మల్లన్న కోరడం.. చట్టపరంగా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో... మల్లన్నకుఎన్నికల సంఘం ఎలాంటి గుర్తును కేటాయిస్తుందో చూడాలి మరి.



## ప్రాణహిత – చెవెళ్ల ప్రాజెక్టుపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్



**హైదరాబాద్, అక్టోబర్ 07 (నమస్తే హైదరాబాద్)** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటి పారుదల శాఖ అధికారులతో ఇవాళ(మంగళవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ప్రకారం కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రాణహిత %-% చెవెళ్ల ప్రాజెక్టుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఉద్ఘాటించారు. తుమ్మడిహట్టి వద్ద రెండు ప్రత్యామ్నాయ మార్గాలపై పరిశీలిస్తున్నట్లు చెప్పుకొచ్చారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టు 2027 నాటికి పూర్తి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని నొక్కిచెప్పారు. మేడిగడ్డ, అన్నారం, సుందిల్లా బ్యారేజీల పునరుద్ధరణలో ఐఐటీని భాగస్వామ్యం చేస్తామని వెల్లడించారు. వర్షాకాలం అనంతరం రూపకల్పన చేసి ఒక సంవత్సరంలో వీటిని పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అలాగే, కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ -%××% విచారణ పురోగతిపై సమీక్షించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.సమ్మక్క %-% సారక్క ప్రాజెక్టు, దేవదుల ప్రాజెక్టులపై సమీక్షించారు. భూ సేకరణ పరిహారంగా రూ.33 కోట్లు విడుదల చేయాలని మంత్రి ఆదేశించారు. డిండి ప్రాజెక్టుపై మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. రిజర్వాయర్ల సామర్థ్య పెంపు కోసం కొత్త విధానం సిద్ధం చేయాలని మార్గనిర్దేశం చేశారు. ఐఎస్‌డబ్ల్యూఆర్డ్, సీడీఓ బలోపేతంపై ఈ సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు.అలాగే, పౌరసరఫరా శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు. వర్షాకాలం ధాన్యం కొనుగోలుపై సమీక్షించారు. ధాన్యం దిగుబడిలో తెలంగాణ రికార్డ్ సాధించిందని తెలిపారు. 148 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని వివరించారు. 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు రంగం సిద్ధం చేశామని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 67.57 లక్షల ఎకరాల్లో వరి సాగవుతోందని చెప్పుకొచ్చారు. 40.75 లక్షల ఎకరాల్లో సన్నాలు వేశారని వివరించారు. 26.82 లక్షల ఎకరాల్లో దొడ్డు వడ్ల సాగవుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బియ్యం సబ్సిడీ రూ.6,500 కోట్లు తక్షణమే విడుదల చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆవేదన




**జగిత్యాల, అక్టోబర్ 07 (నమస్తే హైదరాబాద్)** మంత్రి పొన్నం ప్రభాకర్ తనను అలా అనడం బాధ కలిగించిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు తన సామాజిక వర్గాన్ని కించపరిచాయని వాపోయారు. ఇవాళ(మంగళవారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తమ సామాజిక వర్గం తనకు అండగా నిలిచిందని ఉద్ఘాటించారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్. పొన్నం వ్యాఖ్యలను మరో మంత్రి వివేక్ వెంకటస్వామి ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. అది ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పుకొచ్చారు. వివేక్ తండ్రి వెంకటస్వామికి గతంలో తాము అండగా ఉన్నామని గుర్తుచేశారు. మంత్రి పొన్నం వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తనతో మాట్లాడారని తెలిపారు. రేపు(బుధవారం) ఉదయం వారిని కలుస్తానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పేర్కొన్నారు.

## ప్రధాని శ్రీశైలం పర్యటన ఖరారు..



**నంద్యాల, అక్టోబర్ 07 (నమస్తే హైదరాబాద్)** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 16న శ్రీశైలం క్షేత్ర పర్యటన ఖరారైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తెలిపారు. శ్రీశైలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోది పర్యటించే ప్రదేశాలైన ఛత్రపతి శివాజి స్ఫూర్తి కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించినట్లు చెప్పారు. ఈరోజు (మంగళవారం) శివాజి రాజదర్బార్, శివాజి ధ్యానమందిరం ఏర్పాట్లను ఎంపీ బైరెడ్డి, శబరి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పరిశీలించారు. అనంతరం మాధవ్ మాట్లాడుతూ.. సరళీకృత జీఎస్టీ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమానికి ఈనెల 16న కర్నూలులో ప్రధాని మోదీ పాల్గొంటారని తెలిపారు ప్రధాన మంత్రి మోదీ మొదటి సారిగా శ్రీశైలం రావడం శుభ పరిణామమని అన్నారు. ప్రధాని శ్రీశైలం పర్యటనతో క్షేత్ర వైభవం మరింత పెరుగుతుందన్నారు. శ్రీశైలం ప్రాంతం యొక్క విశిష్టత టూరిజం అభివృద్ధి ఈ ప్రాంతం యొక్క విశేషాలు ప్రపంచానికి తెలిసే అవకాశం ఉందని చెప్పారు. శ్రీశైలం మల్లన్న దర్శనం అనంతరం శివా జి స్ఫూర్తి కేంద్రానికి ప్రధాన మంత్రి మోదీ చేరు కుంటారని మాధవ్ పేర్కొన్నారు.

## ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి



**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 07 (నమస్తే హైదరాబాద్)** అధికారంలోకి వస్తే ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి విస్మరించిందని, ఇప్పటికైనా ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆటో నడవక.. ఉపాధి లేక ఈ నెల 5న ఆత్మహత్యకు యత్నించి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వీర్నపల్లి మండలం అడవిపదిర గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ నాంపల్లి సతీష్‌ను మంగళవారం రాత్రి ఆయన పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రూ.25 వేలఆర్థిక సాయం అందించడంతో పాటు అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ప్రభుత్వ తీరు వల్ల రాష్ట్రంలో 93 మంది ఆటో డ్రైవర్లు మృతి చెందారని, ఆ కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని లేనిపక్షంలో అసంఘటిత కార్మికుల పక్షాన తమ పార్టీ ఉద్యమిస్తుందని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లకు బీమా సౌకర్యంతో పాటు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని మోసగించిందని అన్నారు. కుటుంబ పోషణ, అప్పులు, ఆటో కిస్తీలు కట్టలేక 93 మంది ఆత్మహత్య చేసుకున్నారని బాధితుల వివరాలను

2లో

## సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీ లోగో ఆవిష్కరణ..

ప్రధానమంత్రి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆకాంక్ష.. విద్యా సమానత్వం, గిరిజన సాధికారత, తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల నెరవేర్పు పట్ల అచంచలమైన నిబద్ధతను చూపిస్తుందని ధర్మేంద్ర ప్రదాన్ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలు సామాజిక అవసరాలను తీర్చడానికి ఆవిష్కరణ కేంద్రాలుగా ఉండాలన్నారు. త్వరలో సమ్మక్క సారక్క యూనివర్సిటీని సందర్శించి..కొత్త క్యాంపస్ కి శంకుస్థాపన చేస్తానని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ లోగో ఎలా ఉందంటే.. సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ లోగో మధ్యలో సమ్మక్క సారక్కల పసుపు బొమ్మలను ఏర్పాటుచేశారు. సమ్మక్క, సారక్క దేవతల కుంకుమను సూచించేలా మధ్యలో ఎర్రటి సూర్యుడి బొమ్మతో లోగోను రూపొందించారు. ప్రశాంతమైన ఆధ్యాత్మిక కోణాన్ని జోడించే పీఠాలపై ఉన్న దైవిక ద్వయం.. గద్దెల చిహ్నాలను ఏర్పాటుచేశారు. గిరిజన దుస్తులు, సౌందర్యానికి అంతర్భాగంగా నెమలి ఈకలు ఏర్పాటుచేశారు. సాంస్కృతిక గౌరవం, ధైర్యం, సంప్రదాయాన్ని సూచించే రెండు కోణాల జంతువుల కొమ్ములతో కూడిన కిరీటాన్ని ఏర్పాటుచేశారు.ఈ లోగో గిరిజన సంస్కృతికి అద్దం పడుతుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరించారు. సమ్మక్క సారక్క యూనివర్సిటీ గిరిజన సంస్కృత వారసత్వాన్ని అందించడంతోపాటు.. జ్ఞానానికి కేంద్రంగా.. విద్యా నైపుణ్యానికి ఒక దీపస్తంభంగా మారుతుందని పేర్కొన్నారు.

## ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

శాసనసభలో వెల్లడించినా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. 23 నెలల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ.2 లక్షల 30 వేల కోట్ల అప్పులు చేసిందన్నారు. ఆటో డ్రైవర్లకు రూ.24 వేల బాకీ డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిగి వచ్చే వరకు అన్ని కార్మిక సంఘాలతో జేఏసీ ఏర్పాటు చేసుకుని మెడలు వంచి హక్కులను సాధించుకుందామని కేటీఆర్ అన్నారు. అంతకు ముందుకు ఆటో డ్రైవర్లు తమ సమస్యలను పరిష్కరించేందుకు పాటు పడాలని కోరుతూ వినతిపత్రం అందించారు. నాప్స్‌కాబ్ చైర్మన్ రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు కృష్ణహరి, మల్లేశం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కడారు యాదవ రెడ్డి



**నాగారం నమస్తే హైదరాబాద్: (అక్టోబర్ 07)**మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు సర్వోత్తమ్ రెడ్డిని తుంగతుర్తిలోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కడారు యాదవ రెడ్డి మంగళవారం కలిశారు.అనంతరం మహానేత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాదవ రెడ్డి మాట్లాడుతూ దామోదర్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని, కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందించిన మహానేత దామోదర్ రెడ్డి అని ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఆయన వెంట నాగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగదుడ్ల దశరథ, చిప్పలపల్లి మాల్సర్, సోమయ్య అంజయ్య, బుక్క శ్రీను,ఎర్ర అనుదీప్ కిష్టయ్య, ఉపేందర్, రాజు,శివ తదితరులు ఉన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకు గుణపాఠం తప్పదు ..!

### మండలంలో ఎగిరే జెండా గులాబీ జెండా మాత్రమే ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ కార్డులను పంపిణీ చేసిన తీగల దయాకర్ గౌడ్

**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకై కడవెండిలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపెల్లి మహేష్ ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథి మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ విచ్చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం అయిందని ప్రజలు తగిన బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

ప్రతి ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం బాకి కార్డులను పంపిణీ చేయాలని కోరారు.

రానున్న స్థానిక ఎన్నికల్లో మన పార్టీ విజయం దిశగా అందరు పని చేయాలని పిలుపునిచ్చారు.

దేవరుప్పుల మండల పరిషత్ జిల్లాపరిషత్ గులాబీ జెండా ఎగరవేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని

ఈ మోసపూరిత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుకోలేక మొత్తం ఫెయిల్ అయిందని తెలిపారు.

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధిని ప్రజల వద్దకి తీసుకెళ్లి వారికీ నిజాలు తెలియజేసే బాధ్యత ప్రతీ ఒక్కరు తీసుకోవా లని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ,గ్రామ ఇంచార్జ్ బస్వ మల్లేశం మండల ప్రధాన కార్యదర్శి చింత రవి,రాంసింగ్ నాయక్, హన్మంతు, రత్నాకర్ రెడ్డి, రమేష్, సాయిలు,బాలు ,రవి, నగేష్,తదితరులు పాల్గొన్నారు.



## 1 కోటి 20 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పోరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

-అభివృద్ధిలో దూసుకుపోతున్న చిల్కానగర్ డివిజన్

-ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**ఉప్పల్, అక్టోబర్ 7 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్లో ఇందిరానగర్, సీతారామ కాలనీ, సాయిరాం నగర్ కాలనీ, మరియు రాఘవేంద్ర నగర్ కాలనీలో 1 కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సిసి రోడ్ల పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు.

అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని డివిజన్లోని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ దశలవారీగా ఒక ప్రణాళిక బద్ధంగా పనులు పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని ప్రతినిత్యం ప్రజలతో మమేకమై పనులు చేస్తున్నారని వారిని అభినందించారు. అదేవిధంగా డివిజన్లో సుమారు 80% పనులు పూర్తి అయ్యాయని మిగతా 20 శాతం పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్లో కార్పొరేటర్, ఎమ్మెల్యే ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నామని డివిజన్ కి పెద్ద ఎత్తున నిధుల కేటాయింపు విషయంలో సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పలు కాలనీల అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధిపై పురావస్తు శాఖ అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించిన వరంగల్ ఎంపీ





**హనుమకొండ, అక్టోబర్ 7 (నమస్తే హైదరాబాద్ ):** వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం హనుమకొండలోని కనకదుర్గ కాలనీలోని తన కార్యాలయంలో పురావస్తు శాఖ అధికారులతో పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమీక్షసమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక ఆలయాలు, కాకతీయ వారసత్వ సంపదను పునరుద్ధరించాలంటూ పురావస్తు శాఖ అధికారులకు ఎంపీ సూచించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలంటే ఆలయాల పునరుద్ధరణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

వరంగల్ వేయి స్తంభాల ఆలయంలోని కల్యాణ మండపం మరమ్మతులు, విగ్రహ ప్రతిష్టాపన, శ్రీ భద్రకాళి ఆలయం, చిల్పూర్ లోని శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయాల అభివృద్ధి తో పాటు, భూపాలపల్లి జిల్లాలోని నపాక ఆలయం, కోటగుళు ,, రెడ్డి గుడి ప్రత్యేక శిలలపై నిర్మితమైన ఆలయాల పునరుద్ధరణకు పైలెట్ ప్రాజెక్టు కింద పనులు వేగవంతం చేయాలని సూచించారు. అలాగే వరంగల్ కోటలో ఉన్న 14 ఆలయాలకు పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని శంబునిగుడి, గణపేశ్వర స్వామి దేవాలయం (కోటగుల్లు), ఏకవీర/ఎల్లమ్మ ఆలయం, రెడ్డి గుడి దేవాలయం, త్రికూట దేవాలయాలు, కోటబురుజులు (ద్వారాలు), సర్వయ్ పాపారాయుడు కోట, పాండవులు గుట్ట, సర్వతోభద్ర టెంపుల్,వేణుగోపాల స్వామి దేవాలయం,పద్మాక్షి ఆలయం, పంచకూటాలయాలను ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియాకు కేటాయిస్తే ఆలయాల అభివృద్ధి మరింత జరుగుతుందని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్తానని ఎంపీ తెలిపారు. అనంతరం పురవస్తు శాఖ అధికారులు, స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారితో కలిసి వేయి స్తంభాల ఆలయాన్ని ఎంపీ డా. కడియం కావ్య స్వయంగా పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఆర్కియాలజిస్ట్ సూపరింటెండింగ్ నిహిల్ దాస్, అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ రోహిణి పాండే, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు గుట్ట శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు





**ఉప్పల్, అక్టోబర్ 7 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ క్రికెట్ స్టేడియం వద్ద గల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం వెలుగు గుట్టలో మంగళవారం ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులు, అర్చకుల సమాఖ్యలో ఈవోలు హుండీ లెక్కింపు చేశారు. పది రోజులకు గాను హుండీలో ఉన్న నగదును లెక్కించగా 47,570 రూపాయలు వచ్చింది. ఈ కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం ఈవోలు కె.వెంకన్న, ఏ రమాదేవి,ధర్మకర్తల మండలి చైర్మన్ జన్ను రఘు ధర్మకర్తలు ఆర్ శ్రీకాంత్ రెడ్డి, ప్యాట మురళీకృష్ణ, అర్చకులు కే రమేష్ కే ఫణికుమార్ పరుశురాం వాచ్మెన్ భక్తులు ఎం మల్లారెడ్డి, అనన్య జి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. వచ్చిన నగదును దేవాదాయ శాఖకు జమ చేస్తామని వారు వెల్లడించారు. నవరాత్రి ఉత్సవాలు విజయవంతం చేసిన భక్తులకు ధర్మకర్తల మండలి సభ్యులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు వెల్లడించారు.

## రానున్న ఎన్నికల్లో సముచిత స్థానం కల్పించండి...చింతపల్లి వెంకటయ్య గౌడ్...

**నమస్తే హైదరాబాద్):జిల్లా మాడుగుల మండలం:-** హైదరాబాద్ ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో ఎన్నికల సందర్భంగా రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం కలకొండ గ్రామానికి చెందిన వెంకయ్య గౌడ్ అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు వెంకటయ్య గౌడ్ తో పాటు కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి రానున్న ఎన్నికల్లో కలకొండ గ్రామాన్ని దృష్టిలో పెట్టుకొని పార్టీ కోసం గ్రామ ప్రజల కోసం కష్టపడ్డ వాళ్ళను గుర్తించి మరింత గ్రామ అభివృద్ధి మండల అభివృద్ధికి అడుగులు వేసే విధంగా గ్రామస్తుల ఎప్పుడు అండగా ఉంటూ వారి సమస్యలు తీర్చడంతో పాటు గ్రామ అభివృద్ధికి తోడుపడుతున్న చింతపల్లి వెంకట గౌడ్ కి అవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి మరో ముందడుగు వేసి విజయం దిశగా వెళ్లే విధంగా మీరు సహకరించాలని అవకాశం ఇవ్వాలి అని కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి ఈ సందర్భంగా వివరించారు ఈ కార్యక్రమంలో చింతపల్లి వెంకటయ్య గౌడ్ తో పాటు గ్రామ నాయకులు గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా నివాళులర్పించిన...జిల్లా ఎస్పీ...




**నమస్తే హైదరాబాద్ :** నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆఫీస్ నందు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ చే సంస్కృత సాహిత్యంలో ఆదికవి రామాయణ మహాకావ్యాన్ని లిఖించిన జ్ఞాన నిధి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ ఆఫీసు నందు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రంగనాథ్ చే పూల దండ వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు మరియు ఎస్ బి సి ఐ కనకయ్య డి సి ఆర్ బి సి ఐ ఉపేందర్ రావు సి సి ఎస్ సి ఐ శంకర్ అలాగే ఎస్ పి సి సి బాలరాజు ఏవో కృష్ణయ్య తో పాటు దాదాపుగా 50 మంది పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

## ఆ తెలుగు సినిమాలో విలన్ ఆఫర్..

**నమస్తే హైదరాబాద్ :** పాలమ్మినా.. పూలమ్మినా' అంటూ ఒకే ఒక్క డైలాగ్ తో సోషల్ మీడియాలో బాగా ఫేమస్ అయిపోయారు బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే మల్లారెడ్డి. రాజకీయవేత్తగా ఆయన చెప్పే మాటలు, డైలాగులకు, ప్రసంగాలకు చాలా మంది ఫ్యాన్స్ ఉన్నారు. అలాగే పాలిటిక్స్ లో ఉన్నా చాలా సార్లు తనలోని కళామతల్లిని కూడా బయట పెడుతుంటార మల్లారెడ్డి. పండగలు, పబ్బాలు, పెళ్లిళ్లు, కాలేజీ ఈవెంట్లు, ఇలా ఏ సందర్భమొచ్చినా చిన్న పిల్లాడిలా డ్యాన్స్ లు చేస్తుంటారీ రాజకీయ నేత. ఇక మెగాస్టార్ చిరంజీవిని అమితంగా అభిమానిస్తారు మల్లారెడ్డి. ఈ విషయాన్ని ఆయనే పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. ఇప్పుడంటే పెద్దగా కనిపించడం లేదు కానీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పలు సినిమా ఈవెంట్లు, ఫంక్షన్లకు హాజరయ్యారు మల్లా రెడ్డి. సినిమాలు, నటీనటులు గురించి ఆసక్తికర వ్యాఖ్యలు కూడా చేశారు. తాజాగా దసరా పండగను పురస్కరించుకుని ఓ ఇంటర్వ్యూ ఇచ్చారు సీనియర్ రాజకీయ నేత. ఈ సందర్భంగా ఒక ఆసక్తికర విసయాన్ని పంచుకున్నారాయన. తనకు ఓ తెలుగు సినిమా లో విలన్ గా నటించే ఆఫర్ వచ్చిందని, భారీ రెమ్యునరేషన్ కూడా ఇస్తామన్నారని మల్లా రెడ్డి చెప్పుకొచ్చారు. ఇంతకీ మల్లారెడ్డిని సినిమాల్లోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించిన ఆ డైరెక్టర్ మరెవరో కాదు హరీశ్ శంకర్.టాలీవుడ్ డైరెక్టర్ హరీశ్ శంకర్ తన సినిమాలో నాకు విలన్ పాత్రను ఆఫర్ చేశారు. ఆ రోల్ కోసం మా కాలేజీకి వచ్చి ఒక గంటసేపు వెయిట్ చేశాడు. అంతేకాకుండా రూ.3 కోట్ల పారితోషికం కూడా ఆఫర్ చేశాడు. అయినా కూడా నేను ఆ విలన్ పాత్రను ఒప్పుకోలేదు.స విలన్గా చేస్తే ఇంటర్వెల్దాకా నేను హీరోను కొడతా.. ఆ తర్వాత హీరో నన్ను కొడతాడు.. తిడతాడు' అంటూ మల్లారెడ్డి చెప్పుకొచ్చారు ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి. కాగా హరీశ్ శంకర్ ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తో కలిసి ఉస్తాద్ భగత్ సింగ్ అనే సినిమాను తెరకెక్కిస్తున్నారు. పోలీస్ కాప్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈమూవీలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. కాగా ఉస్తాద్ మూవీలో విలన్ కోసమే హరీశ్ శంకర్ మల్లారెడ్డిని సంప్రదించినట్లు గతంలో కూడా వార్తలు వచ్చాయి. ఇప్పుడు స్వయంగా మల్లారెడ్డే ఈ విషయాన్ని బయట పెట్టారు.



## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే నిత్యం ప్రజా దర్బార్: పరమేశ్వర్ రెడ్డి







**ఉప్పల్, అక్టోబర్ 7( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గంలోని నలుమూలల నుండి వస్తున్న ప్రజా సమస్యల పరిష్కారం కోసమే నిత్యం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నియోజకవర్గంలో ని ఉప్పల్ చిల్కానగర్ రామంతపూర్ హబ్సిగూడ నాచారం కాప్రా మల్లాపూర్ కుషాయిగూడ చర్లపల్లి తదితర ప్రాంతాల్లోని ప్రజలు తమ సమస్యలను పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రాలు అందజేసి తమ సమస్యలను పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రాలు అందజేశారు. ప్రజా సమస్యలను సానుకూలంగా విని అవసరమైతే సంబంధిత అధికారులతో అప్పటికప్పుడే మాట్లాడి పరిష్కరించడం లేదా నిధులు కేటాయించే అవసరమైతే అందుకు సంబంధించిన అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరిగి పరిష్కారం కానీ సమస్యల కోసం తన వద్దకు ప్రజలు వస్తున్నారని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పలు ప్రాంతాల్లోని కాలనీ సంక్షేమ సంఘ నాయకులు ఆయనతో ప్రత్యేకంగా సమావేశమై కాయ కాలనీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన రుచికి తీసుకువెళ్లగా పరలోని పరిష్కరించేందుకు కృషి చేస్తానని వార హామీ ఇచ్చారు.

## ఎన్ ఎఫ్ ఐ ఆర్ జాతీయ అధ్యక్షులు గుమన్ సింగ్ కి కాజీపేట లో ఘన స్వాగతం





**కాజీపేట్ అక్టోబర్ 7 (నమస్తే హైదరాబాద్) :**భారత రైల్వే ఉద్యోగ సంఘాల సమాఖ్య (ఎన్ ఎఫ్ ఐ ఆర్) జాతీయ అధ్యక్షులు గుమన్ సింగ్ ఢిల్లీ నుండి సికింద్రాబాద్కి ప్రయాణిస్తున్న సందర్భంగా, కాజీపేట్ రైల్వే స్టేషన్లో ఆయనకు ఘన స్వాగతం లభించింది. రైల్వే ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

ఈ స్వాగత కార్యక్రమానికి సి డబ్ల్యూ సి సభ్యుడు మరియు కార్యదర్శి (ఇంజనీరింగ్ బ్రాంచ్ / కాజీపేట్ / ) అయిన కోధాటి దిలీప్ ప్రధాన సమన్వయకర్తగా వ్యవహరించారు. ఆయన నేతృత్వంలో కాజీపేట్లోని అన్ని బ్రాంచుల నాయకులు, సంఘ ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై గుమన్ సింగ్ ని పూలదండలు వేసి, శాలువా కప్పి సన్మానించారు.

ఈ సందర్భంగా గుమన్ సింగ్ రైల్వే ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ఎన్ఎఫ్ఐఆర్ నిరంతరం కృషి చేస్తోందని, కేంద్ర ప్రభుత్వంతో అనేక అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉద్యోగుల సమస్యలు, పదోన్నతులు, సేఫ్టీ వర్కింగ్ కండిషన్లు, పెండింగ్ డిమాండ్లపై ఎన్ఎఫ్ఐఆర్ కట్టుదిట్టమైన వైఖరి తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాజీపేట్ రైల్వే స్టేషన్ ప్రాంగణం సంఘ క్యాడర్ సభ్యుల నినాదాలతో మార్మోగిపోయింది.

కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు:

సి డబ్ల్యూ సిసభ్యుడు వెంకట నారాయణ, బ్రాంచ్ కార్యదర్శులు మరియు ఛైర్మన్లు అభిలాష్, మధు, బాల్విందర్, రాజ్ కుమార్, మాధవరావు, నారాయణ, రామ్మోహన్ రాముల వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు.

అదే విధంగా ఎస్.సి.ఆర్.ఈ.ఎస్ కి చెందిన వివిధ విభాగాల ప్రతినిధులు, ఇంజనీరింగ్, సిగ్నల్, ట్రాక్ మెయింటెనెన్స్, ట్రాఫిక్ బ్రాంచ్లకు చెందిన సీనియర్ ఉద్యోగులు కూడా ఈ కార్యక్రమంలో భాగమయ్యారు.

# 60 లక్షల విలువైన 1 క్వింటా 20 కేజీల గంజాయి సీజ్ చేసిన కోదాడ పట్టణ, సీసీస్ పోలీసులు

**ముగ్గురు అంతరాష్ట్ర నింధితుల అరెస్ట్.**
**గంజాయి రవాణా, సరఫరా, అమ్మకం, వినియోగం నేరం.**
**ఎన్ డి పి ఎస్ చట్టాల ప్రకారం కతిన చర్యలు తప్పవు.**
**ఎస్పి నరసింహ ఐపిఎస్, సూర్యాపేట జిల్లా.**

**నమస్తే హైదరాబాద్** జిల్లా పోలీసు కార్యలయం నంధు నిర్వహించిన మీడియా సమావేశం నంధు కేసు వివరాలు, అరెస్ట్ వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్. జిల్లాలో గంజాయి రవాణా సరఫరా వినియోగము అమ్మకాలపై జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన నిగా ఉంచి దీని నిర్మూలన కోసం నిరంతరం కృషి చేస్తున్నాము. జిల్లాలో విస్తృతమైన పోలీసు తనిఖీలు నిర్వహిస్తున్నాం. గత నెల 23వ తేదీన కోదాడ పట్టణ పరిధి జాతీయ రహదారి వెంబడి సుమారు 110 కేజీల గంజాయిని గుర్తు తెలియని వ్యక్తులు వదిలేసి వెళ్లారు దీనిని గుర్తించిన కోదాడ పట్టణ పోలీసులు స్వాధీనపరుచుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగినది. ఈ దర్యాప్తులో భాగంగా నిందితులను గుర్తించడం కోసం 3 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగినది, సాంకేతిక ఆధారాలు, సీసీ ఫ్యుటేజి, నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం రోజున కోదాడ పట్టణ పోలీసులు పట్టణ పరిధి జాతీయ రహదారిపై కట్టకొమ్ముగూడెం ఎక్స్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసును గమనించి అనుమానాస్పదంగా పారిపోతున్న కారును వెంబడించి పట్టుబడి చేయడం జరిగినది. ఇందులో ఎ 1 కణం రమేష్ ఉండగా అతని వద్ద 10 కేజీల గంజాయిని స్వాధీనపర్చుకోవడం జరిగినది, ఇతని ఒప్పుకోలు ప్రకారం ఏ 2 నిందితుడు చాపల అశోక్, ఏ 3 చాపల ఎరకమ్మ లను అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేయగా గత నెలలో కోదాడ పట్టణ పరిధిలో 110 కేజీ ల గంజాయిని వదిలేసి వెళ్లినట్లు ఒప్పుకున్నారు. జిల్లా పోలీసులు విస్తృత తనిఖీలు చేస్తున్నందున దొరుకుతామనే భయంతో పడివేసి పారిపోయినట్లు ఒప్పుకున్నారు.

నిందితుల వివరాలు. ఎ -1.కణం రమేష్, వయస్సు 52 సం,,లు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఫ్లాట్ నెంబర్ 49, ఎస్ రావు నగర్, ఈసీఐఎల్ పోస్ట్,తెలంగాణ రాష్ట్రం.

ఎ -2.చాపల అశోక్, వయస్సు: 33 సం,, లు, వృతి: ప్రైవేట్ టీచర్, గ్రామం సిత్తు సీతారామ పురం గ్రామం రామ బద్ర పురం మండలం, విజయనగరం జిల్లా,ఏ.పి



ఎ -3.చాపల ఎరకమ్మ రోహిణి, వయస్సు 37 సం. లు. లు, వృతి: ప్రైవేట్ లెక్చరర్, గ్రామం సిత్తు సీతారామ పురం గ్రామం రామ బద్ర పురం మండలం, విజయనగరం జిల్లా, ఏ.పిస్వాదీనం చేసుకున్నవివరములు.

120 కేజీల గంజాయి(రెండు కేసులలో కలిపి ) (గంజాయి విలువ రూ. లు. 60,00,000/-

కార్ నెం. టీఎస్ 08 ఎఫ్ ఆర్ 6521

8 సెల్ ఫోన్ లు

పట్టుబడి చేసిన స్థలం మరియు తేదీ. 06-10-2025, న్యూ విజన్ స్కూల్ వద్ద ఎన్ హెచ్ -65 రోడ్డు పై.

కేసు సారాంశం

హైద్రాబాద్ కు చెందిన నేరస్తుడు ఎ -1 నింధితుడు కణం రమేష్ నిత్య అన్నదానములు కలిగిన ఆశ్రమాలకు బియ్యం సప్లై చేసుకుంటూ వ్యాపారం చేసేవాడు, సరైన ఆదాయం పొందలేక మిల్లర్లకు డబ్బు చెల్లించలేదు, వ్యాపారం బాగాలేదు మానసిక ప్రశాంతత కొరకు కుటుంబం నుండి దూరంగా ఉండి ఓంశాంతి బ్రహ్మ కుమారి ఆశ్రమంలో తిరుగుతుండగా తనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లాకు చెందిన ఎ -3 ఎరకమ్మ అనే ఆవిడ పరిచయం అయి ఇద్దరు కలిసి గత రెండు సం,,ల నుండి కలిసి విజయవాడలో ఉంటూ మరల బియ్యం వ్యాపారం చేయగా వ్యాపారంలో మళ్ళీ నష్టం రావడంతో, ఎలాగైనా అధిక డబ్బులు సంపాదించాలంటే గంజాయి వ్యాపారం చేస్తే తన అప్పులు తీరుతాయని ఎ -3 /ఎరకమ్మ కు చెప్పగా తను సరే అని ఇరువురు కలిసి అధిక డబ్బులు సంపాదించవచ్చని పథకం వేసుకొని ఎ -3, ఎ -2/అశోక్ ను విజయవాడ కు పిలిపించి ఎ -2 ద్వార గంజాయిని ఒడిశా నుండి విజయవాడకు తెప్పించి హైదరాబాద్ లో కావలిసిన వారికి అమ్ముదాము అనే ఉద్దేశ్యంతో ఎ -1 డబ్బులు ఎ -2 కి ఇవ్వగా ఎ -2/అశోక్ ఒడిశా కు వెళ్ళి కేజీ 5,000/- ల చొప్పున 110 కేజీ ల గంజాయిని కొనుగోలు చేసి బస్తాలలో ప్యాక్ చేసుకొని తేదీ. 22-09-2025 రోజు రాత్రి ఎ -2 విజయవాడలోని ఎ -3 రూ%శీ%కు తీసుకొని రాగా ఎ -1/రమేష్ అట్టి గంజాయిని విజయవాడలో తన యొక్క టాటా జెస్ట్ కారు నంబర్ టీఎస్ 08 ఎఫ్ ఆర్ 6521కారులో లోడ్ చేసుకొని తేదీ 23-09-2025 రోజు తెల్లవారుజామున విజయవాడ నుండి హైదరాబాద్ కు వెళుతుండగా మార్గమధ్యలో కోదాడ పట్టణ శివారులో రోడ్డు పై పోలీస్ వారు వాహనాలు తనిఖి చేస్తుండగా మరల విజయవాడ వైపుకు కొద్ది దూరం వచ్చి అక్కడ ఒక స్థలం చూసుకొని హైదరాబాద్ వైపు కు సర్వీస్ రోడ్ ప్రక్కనే భారత్ పెట్రోల్ బంక్ ప్రక్కనే ఉన్న ఒక షెడ్ లోపలికి వెళ్ళి వద్ద ఉన్న 110 కేజీ ల గంజాయిని పడవేసి ఎరకమ్మకు ఫోన్ ద్వారా చెప్పగా అక్కడ నుండి పారిపోయి రమ్మనగా ఎ -1 విజయవాడకు వచ్చినాడు. వారి పథకం విఫలం కావటంతో కొన్ని రోజులు వేచి చూసి తేదీ. 05-10-2025 రోజు రాత్రి ఎ -2 మరల 10 కేజీ ల గంజాయి ఒడిశా నుండి తీసుకు రాగా ఎ -1 తేదీ 06-10-2025 రోజు ఉదయం 10.00 గంటలకు అట్టి గంజాయిని తన కారులో వేసుకొని అమ్ముటకు విజయవాడ నుండి హైదరాబాద్ కు వెళుతుండగా మార్గ మధ్యలో కోదాడ పట్టణ శివారు లోని కట్టకొమ్ముగూడెం ఎక్స్ రోడ్ దగ్గర పోలీస్ వారు వాహనాలు తనిఖీలు చేస్తుండగా పోలీసు వారిని చూసి కారును వేగంగా నడపగా పోలీసు వారు వెంబడించి పట్టుబడి చేసి అతని వద్ద ఉన్న 10 కేజీలు గంజాయిని మరియు 6 సెల్ ఫోన్లు ఒక కారు,స్వాదీనపరుచుకొని, ఎ -1 యొక్క ఒప్పుకోలు తర్వాత విజయవాడలో ఎ -2, ఎ -3 లను పట్టుబడి చేసి వారి వద్ద రెండు ఫోన్లు స్వాదీనం చేసుకొని విచారించగా సదరు నిందితులను న్యాయస్థానంనందు పరుస్తాము. ఇట్టి కేసు త్వరితగతంగా ఛేదించడంలో ప్రతిభ కనపరిచిన కోదాడ టౌన్ ఇన్స్పెక్టర్ శివ శంకర్,సీసీస్ ఎస్సై హరిక్రిష్ణ, కోదాడపట్టణ ఎస్సై హనుమనాయక్, హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాస్, కానిస్టేబుల్ యన్. యల్లారెడ్డి, జి. సతీష్, యం. వెంకటేశ్వరులు, కె. రాంబాబు, ఎస్.కే. ఫరీద్ సిబ్బంది మరియు ఇట్ కోర్ స్టాఫ్ ను సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నర్సింహా ఐపీఎస్ రివార్డ్ తో అభినందించారు.

# 1 కోటి 20 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్





**-అభివృద్ధిలో దూసుకుపోతున్న చిల్కానగర్ డివిజన్**

**-ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్, అక్టోబర్ 7 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్లో ఇందిరానగర్, సీతారామ కాలనీ, సాయిరాం నగర్ కాలనీ, మరియు రాఘవేంద్ర నగర్ కాలనీలో 1 కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సిసి రోడ్ల పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని డివిజన్లోని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ దశలవారీగా ఒక ప్రణాళిక బద్ధంగా పనులు పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని ప్రతినిత్యం ప్రజలతో మమేకమై పనులు చేస్తున్నారని వారిని అభినందించారు. అదేవిధంగా డివిజన్లో సుమారు 80% పనులు పూర్తి అయ్యాయని మిగతా 20 శాతం పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్లో కార్పొరేటర్, ఎమ్మెల్యే ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నామని డివిజన్ కి పెద్ద ఎత్తున నిధుల కేటాయింపు విషయంలో సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పలు కాలనీల అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలంగాణ సర్కార్

## హైకోర్టులో వాదనలు వినిపించాల్సిందిగా ఫోన్లో అభిషేక్ సింగ్వి నీ కోరిన సీఎం రేవంత్ రెడ్డి .....

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ కు వచ్చి ప్రత్యేకంగా వాదనలు వినిపించాలని స్వయంగా కలిసి కోరిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు

మంగళవారం 4:30 గంటలకు సీఎం క్యాంప్ కార్యాలయంలో రేపటి హైకోర్టు విచారణ పై కీలక సమావేశం

బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. బీసీలకు రిజర్వేషన్ కల్పించే అంశంపై అడుగడుగునా జాగ్రత్తలు చేపడుతున్న తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టు, హైకోర్టులోను కేసు గెలిచేందుకు తన సర్వశక్తులు ఒడ్డు తోంది. నిన్న సోమవారం సుప్రీంకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసు విచారణ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ల బృందం ముందు రోజే ఢిల్లీ వెళ్లి న్యాయ నిపుణులు, ఉన్నతాధికారులతో చర్చించింది. బీసీ రిజర్వేషన్ల కేసులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున సోమవారం సుప్రీంకోర్టులో ప్రముఖ న్యాయ కోవిదుడు అభిషేక్ సింగ్వి, సిద్ధార్థ దవే లు హాజరు కాగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తోపాటు మంత్రుల బృందం స్వయంగా సుప్రీంకోర్టుకు వెళ్లి వాదనలు ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. బీసీ రిజర్వేషన్ల కేసు ఈనెల 8న (బుధవారం) విచారణ నేపథ్యంలో స్వయంగా హాజరు కావలసిందిగా న్యాయ కోవిదుడు అభిషేక్ సింగ్వి ని ఫోన్లో సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం కోరారు. సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు బుధవారం హైకోర్టులో కేసు విచారణ నేపథ్యంలో స్వయంగా హాజరై వాదనలు వినిపించాలని సోమవారం ఢిల్లీలో సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింగ్వి ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రుల బృందం ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని సీరియస్ గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం గంట గంటకు పరిస్థితిని అంచనా వేస్తూ ముందుకు వెళుతుంది. ఈ క్రమంలో రేపు హైకోర్టులో బీసీ రిజర్వేషన్ కేసు విచారణ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహం, చేపట్టాల్సిన చర్యలు తదితర అనుబంధ అంశాలను చర్చించేందుకు ఏకైక ఎజెండాతో ఈరోజు సాయంత్రం నాలుగున్నర గంటలకు సీఎం రేవంత్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొననున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్వాహా చేసిన ముఠా అరెస్ట్.

## నిందితుల వద్ద నుండి 44 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సీజ్,రూ7.30 లక్షల నగదు, 6 సెల్ ఫోన్లు, 6పాస్ బుక్కులు స్వాధీనం





**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పిఏలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పక్కదారి పట్టిస్తూ లక్షల రూపాయల దోచుకున్న విషయం మరవక మునుపే హుజూర్ నగర్ నియోజకవర్గంలోని మేళ్లచెరువు మండలంలో పక్షవాతంతో ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకొని గత హుజూర్ నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి రిఫరెన్స్ తో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఇట్టి దరఖాస్తు దారుకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లబ్ధిదారుడికి చేరకపోవడంతో మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో మేళ్లచెరువు పోలీసులు క్రైమ్ నెంబర్ 184/2025 కేసు నమోదు చేసి కేసును విచారించిన పోలీసులు 8 మంది ఏ1) పెండెం వెంకటేశ్వర్లు నేరేడుచర్ల మండలం సోమారం గ్రామం (మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి డేటా ఎంట్రీ ఆపరేటర్), 2) బెల్లంకొండ వెంకటేశ్వర్లు( ఏ1 బంధువు) 3) (మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రైవేట్ పి.ఎ) ఓంకార్, 4) మాదాసు వెంకటేశ్వర్లు, 5) మఠంపల్లి సైదులు, 6) గొట్టేముక్కల వెంకటేశ్వర్లు, 7) బెల్లంకొండ సైదులు, 8) బెల్లంకొండ పద్మ లను అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద నుండి 34.58 లక్షల విలువైన 44 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులతో పాటు 7.30 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎనిమిది మంది నిందితులను జ్యుడీషియల్ కస్టడీకి పంపుతున్నట్లు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన ప్రెస్ మీట్ నందు జిల్లా ఎస్పీ నరసింహ వివరాలను వెల్లడించారు. 2023 ఎలక్షన్ కంటే ముందు ప్రైవేట్ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకొని సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు మంజూరైన చెక్కులను నిజమైన లబ్ధిదారులకు అందకుండా అదే సర్ నేమ్ తో ఆ పేరు గల వ్యక్తులను గుర్తించి వారి ఖాతాలోకి చెక్కులను మళ్లించి డ్రా చేసుకొని ఆ పేరు గల వారికి,మధ్య వ్యక్తులకు కొంత ముట్ట చెప్పి ఏ1, ఏ2, ఏ3 లు సుమారు తొమ్మిది లక్షల 50 వేల రూపాయల ఏడు చెక్కులను నకిలీ లబ్ధిదారుల పేరున డ్రా చేసుకోవడం జరిగింది. నకిలీ లబ్ధిదారులకు కొంత అమౌంట్ అందజేయడంతో నిజమైన లబ్ధిదారులకు తెలిస్తే ఏమవుతుందో అన్న భయంతో నకిలీ లబ్ధిదారులు నిజమైన లబ్ధిదారులకు రెండు లక్షల 25 వేల రూపాయలు అందజేయడం కూడా జరిగిందన్నారు. 2023 ఎలక్షన్ కోడ్ కంటే ముందు మంజూరి అయిన చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా ఉన్న వాటిని నకిలీ లబ్ధిదారులను కనుగొని వారి పేరున డిపాజిట్ చేసి వారికి కొంచెం మిగిలిన సొమ్ము పెండే వెంకటేశ్వర్లు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఓంకార్లు పంచుకోవడం జరిగింది. వీరి వద్ద నుండి మేళ్లచెరువు పోలీసులు 44 లబ్ధిదారుల చెక్కులను స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. నిందితుల బ్యాంక్ ఎకౌంట్ స్టేట్మెంట్లు మరియు నిజమైన లబ్ధిదారుల సమాచారం మేరకు విచారణ కొనసాగుతుందని సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొని చెక్కులు రాని వారు ఎవరైనా ఉంటే మేళ్లచెరువు ఎస్ హెచ్ ఓ ను సంప్రదించాలని ఎస్పి నరసింహ సూచించారు.

స్వాధీనము చేసుకున్న ఆస్తి వివరములు

1). 44 చెక్కులు,

2). 7,30,000/- రూపాయల నగదు.

3)6 సెల్ ఫోన్లు,

4) 6 బ్యాంక్ పాస్ పుస్తకాలు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల కేసును త్వరితగతంగా ఛేదించడం లో పర్యవేక్షణ చేసిన సూర్యాపేట డీఎస్ పి ప్రసన్నకుమార్ , చాకచక్యత ప్రదర్శించన కోదాడ రూరల్ సి.ఐ కె.ప్రతాప్ లింగం, మేళ్ళచెర్వు యస్.ఐ పి.పరమేష్, హెడ్ కానిస్టేబుల్ జూకూరి నాగేశ్వర్ రావు, లింగరాజు, కానిస్టేబుల్స్ మాదాసు రామారావు, దిలీప్ కుమార్, పాలోజు రామక్రిష్ణాచారి, నర్సింహా రావు లను సూర్యాపేట జిల్లా ఎస్ పి కే. నరసింహ అభినందించడం జరిగినది, ఇట్టి కేసులను ఛేదించిన సిబ్బందికి ఎస్ పి రివార్డ్స్ అందించారు.

# చెవిటి మూగ అమ్మాయి అదృశ్యం...



**నమస్తే హైదరాబాద్ :** కలకొండ గ్రామానికి చెందిన తాండ్ర చెన్నమ్మ ఇచ్చిన ఫిర్యాధు ప్రకారం, ఆమె కు ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు ఉన్నాడు ఆమె చిన్న కూతురు అయిన తాండ్ర పుష్ప, వయసు:25 సంవత్సరాలు, వృత్తి: విద్యార్థి డిగ్రీ ఫైనల్ ఇయర్, చెవిటి మరియు మూగ, కాలేజ్ హనుమకొండ. ఆమె అదే కాలేజీలో చదువుతూ హాస్టల్లో కూడా అందులోనే ఉంటుంది ఆమె కూతురు గాత నాలుగు నెలల క్రితం కలకొండలోని వాళ్ళ ఇంటికి వచ్చింది తిరిగి కాలేజీకి పోతానని తేదీ 09.09.2025 రోజు ఉదయం హనుమకొండకు వెళ్తున్నాను అని చెప్పి బయలుదేరింది ఆమెకు చెవుడు మరియు మూగ ఏమీ చెప్పాలన్న సైగల ద్వారా రాసి తెలియపరుస్తుంది ఆమెకు సెల్ ఫోన్ నెంబర్ 8790332886 గల రెడ్మీ ఫోన్ ఉన్నది అప్పటినుండి ఆమె వాళ్లకు ఎలాంటి ఫోన్ చేయలేదు వాళ్లు ఆమె ఫోన్ కి ఫోన్ చేసిన అది కలవడం లేదు ఆమె కూతురుఈ సమాచారం గురించి చెవిటి మరియు మూగ హాస్టల్ వార్డెన్ కు అడగగా ఆమె హాస్టల్ కు రాలేదు అని చెప్పినది అదే సమయం నుండి అదే కాలేజీలో చదువుతున్న సంపత్ కుమార్ (చెవిటి మరియు మూగ) అతను కూడా అనిపించడం లేదు అని వార్డెన్ తెలియపరిచింది అతనిపై వాళ్లకు అనుమానం ఉన్నది ఆమె కూతురు ఎరుపుగా వుండి గుండ్రటి ముఖం, చెవిటి మరియు మూగ, బయటకు వెళ్ళినపుడు గ్రీన్ కలర్ చుడిదార్ ధరించినది. ఆమె ఎత్తు 5 అడుగుల ఒక అంగుళం ఉన్నది. ఆమె కూతురు గురించి బంధువులను తెలిసినవారిని అడిగిన ఎటువంటి సమాచారం లభించలేదు. ఇట్టి విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము స్థానిక పోలీస్ లు పత్రిక విలేకరులకు తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో విశేష పూజలు, అన్నదాన ప్రసాదం కార్యక్రమం

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం చిలుకూరు గ్రామం లో గల చిలుకూరు కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో మొదటి మంగళవారం, అక్టోబర్ నెల 7 వ తేదీ, ఆశ్వీయుజ మాసం పౌర్ణమి తిథి, మంగళవారం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కోడారు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించారు. అన్నదానం, ప్రసాదములు చేయించిన దాతలు చిలుకూరు వాస్తవ్యులు శ్రీ కాశినీడి రాజీవ్ కుమార్, శ్రీలత దంపతులు, వారి కుటుంబ సభ్యులు, దర్శన్ కార్తికేయ, జాహ్నవి, సంక్రాంతి శ్రీ ను కళావతి , మరియు చిలుకూరు మాజీ సర్పంచ్ కోడారు లక్ష్మీనారాయణ, కొడారు ఎల్లయ్య- మణెమ్మ దంపతులు, వారి కుమారుడు నరేంద్ర దంపతులు, కొల్లు శేషు దంపతులు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. అన్నదాతలు ప్రత్యేకంగా స్వామి వారి కి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజ లు చేసారు. ఈ సందర్భంగా ఆలయం ప్రధాన అర్చకులు రజినీకాంత్ ఆచార్య భక్తుల కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మరియు ఆలయ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలోమధ్యాహ్నం 1 గంటకు భక్తులు కు అన్నదాన ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు దాదాపు 600 వందల మంది పైగా అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయం సంప్రదాయం ప్రకారం ఆలయం అర్చకులు రజనీ కాంత్ ఆచార్య , కమిటీ చైర్మన్ కోడారు వెంకటేశ్వర్లు మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాతలు కు స్వామి వారి మెమెంటో తో సన్మానం చేసి ఆశీర్వాదం అందజేసారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయం ఛైర్మన్ కోడారు వెంకటేశ్వర్లు, మరియు కమిటీ సభ్యులు మాదారపు, లక్ష్మయ్య, బొమ్మిరెడ్డి సమ్మిరెడ్డి, కొడారు శ్రీనివాసరావు, కట్టెకోల చంద్రయ్య, గోపయ్య, వీరభద్రం, సుశీల, లక్ష్మీ, రోజా భవానీ, లక్ష్మీ , లావణ్య, మంగమ్మ, పద్మ, మరియు గ్రామం పెద్దలు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# మహర్షి వాల్మీకిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ధర్మ మార్గాన్ని అనుసరించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**నమస్తే హైదరాబాద్ :**సంస్కృత భాషలో తొలి కావ్యమైన రామాయణాన్ని రచించిన మహర్షి వాల్మీకి ఆదికవి అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మహర్షి వాల్మీకి దొంగ నుండి ఆదికవిగా మారి సమాజానికి ధర్మాన్ని చాటి చెప్పారన్నారు. శ్రీరాముని జీవిత చరిత్రను, ధర్మ మార్గాన్ని తన రామాయణం ద్వారా సమాజానికి తెలియజేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం మహర్షి వాల్మీకి జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. ఎలాంటి చదువురాని వాల్మీకి తను మహర్షిగా మారి రచించిన రామాయణంలోని భాష ఎంతో సామర్థ్యాన్ని కలిగి ఉందని, ఆనాటి భాషా సామర్థ్యాలను ఇప్పటికీ మనం వాడుతున్నామన్నారు. ఏ భాష అయినా విద్యార్థులు పూర్తిస్థాయిలో ఉపయోగించేలా మనం తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మహర్షి వాల్మీకిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ధర్మ మార్గాన్ని అనుసరించాలని కోరారు.రెవెన్యూ ఆదనపు కలెక్టర్ కె. సీతారామారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా , మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ పట్టణంలో జరిగిన దొంగతన కేసులో నిందితుడు అరెస్ట్

## దొంగిలించిన ఆభరణాలు, నగదు రికవరీ...






**నమస్తే హైదరాబాద్ :** మహబూబ్‌నగర్ మొదటి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతన కేసులో పోలీసులు చురుకైన దర్యాప్తుతో నిందితుడిని అరెస్ట్ చేసి, దొంగిలించిన ఆభరణాలు మరియు నగదును రికవరీ చేశారు.కేసు వివరాలు.

క్రైమ్ నం.: 302/2025

సెక్షన్: యుఎస్ 331(3), 305 బి ఎన్ ఎస్

ఫిర్యాదుదారు:

ఎ. రాజేశ్వర్ రెడ్డి సన్నాఫ్ లేట్ చంద్రరెడ్డి, వయస్సు 56 సం.లు, కులం: రెడ్డి, వృత్తి: వ్యవసాయం,

రా/ఓ మాచినపల్లి గ్రామం, మహబూబ్‌నగర్ మండలం %�De% జిల్లా,

ప్రస్తుతం నివాసం: బాలాజీ నగర్, మహబూబ్‌నగర్.

ఫిర్యాదు వివరాలు:

ఫిర్యాదుదారు తెలిపిన ప్రకారం, తేది 27.09.2025 న కుటుంబ సమేతంగా తిరుపతికి వెళ్ళగా, 28.09.2025 రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వారి ఇంటి తలుపులు పగులగొట్టి దొంగతనం చేశారు.

29.09.2025 ఉదయం ఇంటి పనిమనిషి ఈ విషయం గమనించి ఫిర్యాదుదారునికి తెలిపింది. తదుపరి ఇంటిని పరిశీలించగా 4 కిలోల వెండి ఆభరణాలు (రూ.3,20,000/- విలువ) మరియు రూ.20,000/- నగదు దొంగతనం చేయబడినట్లు తెలిసింది.

మొత్తం నష్టం రూ.3,40,000/-గా అంచనా.

ఫిర్యాదు మేరకు మొదటి పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ యం. అప్పయ్య గారు కేసు నం.302/2025, యు ఎస్331(3), 305 బి ఎన్ ఎస్ కింద నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

దర్యాప్తు వివరాలు:

దర్యాప్తు కొనసాగుతున్న సమయంలో 07.10.2025 ఉదయం 6.30 గంటలకు ట్యాంక్ బండ్, రామయ్య బౌలీ వద్ద ఒక కార్ అనుమానాస్పదంగా నిలిచివున్నట్లు సమాచారం అందడంతో, ఇన్‌స్పెక్టర్ అప్పయ్య ఆదేశాల మేరకు ఎస్ఐ సీనయ్య గారు సిబ్బందితో అక్కడికి చేరుకొని కార్ తనిఖీ చేయగా, కార్‌లో ఉన్న వ్యక్తి పారిపోవడానికి ప్రయత్నించాడు.

పోలీసులు వెంటాడి పట్టుకొని విచారించగా, అతడు యండి. మహబూబ్ పాషా సన్నాఫ్. లేట్ యండి. అబ్దుల్ ఖాదర్, వయస్సు 43 సం.లు, వృత్తి: కార్ డ్రైవర్, రా/ఓ రాంనగర్ కాలనీ, నాగర్ కర్నూల్ జిల్లా, ప్రస్తుత నివాసం పెద్దకొత్తపల్లి గ్రామం %De% మండలం, నాగర్ కర్నూల్ జిల్లా అని తేలింది.

విచారణలో నిందితుడు గత కొంతకాలంగా మహబూబ్‌నగర్ పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో రాత్రివేళ తాళాలు పగులగొట్టి దొంగతనాలు చేస్తున్నట్లు అంగీకరించాడు.

రికవరీ వివరాలు:

నిందితుడి వద్ద నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్నవి.

బంగారు ఆభరణాలు: 43 గ్రాములు

వెండి వస్తువులు: 7 కిలోలు

నగదు: రూ.26,660/-

ఒక కారు

మొబైల్ ఫోన్

నిందితుడు యండి. మహబూబ్ పాషాను అదుపులోకి తీసుకొని, న్యాయపరమైన చర్యలు తీసుకుంటున్నారు.ఈ కేసు దర్యాప్తులో కృషి చేసినవారు

సిసిఎస్ ఇన్స్పెక్టర్ రత్నం

ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్

వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ సీనయ్య

రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్

సిసిఎస్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్

వన్ టౌన్ ఏఎస్ఐ శ్రీనివాసులు

టూ టౌన్ హెడ్ కానిస్టేబుల్ శేఖర్

రూరల్ పోలీస్ స్టేషన్ పిసి పవన్ కుమార్ గౌడ్

ఐటీ సెల్‌లో పని చేస్తున్న ప్రవీణ్ కుమార్

ఈ అధికారుల సమన్వయంతో కేసు స్వల్పకాలంలో చేధించబడింది.

జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ వీరి సేవలను ప్రశంసిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు.

జిల్లా ఎస్పీ సందేశం. "మహబూబ్‌నగర్ పట్టణంలో దొంగతనాల నియంత్రణ కోసం పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

ప్రజలు తమ ఇళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, భద్రతా తాళాలు వాడడం, అపరిచితులను గమనించి వెంటనే పోలీసులకు సమాచారమివ్వడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి.

నేరాల నిరోధంలో ప్రజల సహకారం పోలీసులకు అమూల్యమైందని" ఎస్పీ జానకి తెలిపారు.

# విజయవంతంగా ముగిసిన నియోజకవర్గం స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ గాంధీ నగర్ కు చెందిన 34 వార్డు కు చెందిన యువకులు, కీర్తిశేషులు మురళి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మీసాల నాని, పంది కోటి, అరిమెళ్ళ ఉమామహేశ్వరరావు, పంది వేణు, వీరి అధ్యక్షతన కోదాడ పట్టణ శివారులో కట్ట కొమ్ముగూడెం బైపాస్ రోడ్ లోని గ్రౌండ్ లోని గత మూడు రోజులుగా నిర్వహిస్తున్నటువంటి కోదాడ నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క టోర్నమెంట్ కు దాతలుగా ప్రకటించి, బహుమతులు అందజేసిన వారు.1). దాత:- కీర్తిశేషులు కుర్రి సీతారాములు జ్ఞాపకార్థం వారి కుమారులు కుర్రి నాగరాజు గారు( పోలీస్)మొదటి బహుమతి :-20.016/-రూ.లు.

మొదటి బహుమతి టీం, మీసాల నాని టీం గాంధీనగర్ కోదాడ. 2). దాత:- రెండోబహుమతి :-17016/-రూ. లు సన ఇంజనీరింగ్ కాలేజ్ డైరెక్టర్ నోమన్ రెండో బహుమతి టీం:- బుడిగం భరత్ టీం కోదాడ.3). దాత :-మూడోబహుమతి :-10016/- రూ.సెగ్గం వెంకటాచలం అడ్వకేట్ మూడో బహుమతి పొందిన టీం:- సాలార్జంగ్ పేట టీం. 4). దాత :-నాలుగో బహుమతి :-6016/-రూ.గుండు ఆంజనేయులు గౌడ్ నాలుగో బహుమతి పొందిన టీం :- కిషోర్ టీం గాంధీనగర్ కోదాడ.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడిన నాయకులు,1). సుందరి వెంకటేశ్వర్లు.(బులియన్ మార్కెట్ చైర్మన్ కోదాడ), 2). సంపెట సుధాకర్ (అడ్వకేట్ ఏజిపి ) కోదాడ, 3). శరత్ కుమార్ అడ్వకేట్ కోదాడ, 4). సెగ్గం వెంకటాచలం అడ్వకేట్ కోదాడ,5). ఎస్కే షరీఫ్ కాంగ్రెస్ నాయకులు కోదాడ,

6). పంది తిరుపతయ్య ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కోదాడ,

7). గంధం పాండు 34 వ వార్డు కాంగ్రెస్ నాయకులు గాంధీనగర్ కోదాడ, 8). ఏపూరి రాజు ఎమ్మార్పీఎస్ నాయకులు సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి కోదాడ, 9). ఏర్పుల ప్రకాష్ నారాయణ సెటిల్ బ్యాట్మెంటన్ (కోచ్ నల్గొండ.) కోదాడ,10). చీమ శ్రీనివాసరావు మాజీ యువజన సంఘాల నాయకులు (బిఆర్ఎస్ పార్టీ ),11). తిరుప్ ఏర్పుల సినిమా డైరెక్టర్ కోదాడ,12). చిలుముల వెంకటేష్ వాలీబాల్ క్రీడాకారుడు కోదాడ,

13). కుర్రి నాగరాజు (పోలీస్ అధికారి) కోదాడ,

14). ఒంటి పులి ఉపేంద్ర (గ్రామ కార్యదర్శి )కోదాడ, 15). ఎండి అబ్బు కాంగ్రెస్ నాయకులు, 16). కుడుముల లక్ష్మీనారాయణ మాజీ కౌన్సిలర్ కోదాడ,17). కుడుముల రాంబాబు కాంగ్రెస్ నాయకులు కోదాడ,18). పిడమర్తి. బాబురావు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోదాడ, 19). కర్ల నరసయ్య గారు( కమాన్ దాదా) బిఆర్ఎస్ పార్టీ






నాయకులు, 20). కాసర్ల రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు కోదాడ, 21). ఏపూరి గురుస్వామి, మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ కోదాడ,

క్రీడాకారులు 30 టీములు మరియు ఎలక్ట్రాన్ మీడియా ప్రింట్ మీడియా వారు పాల్గొని విజయవంతం చేసినారు.


# రష్యా అధ్యక్షుడికి ప్రధాని మోదీ ఫోన్.. పుతిన్ పుట్టినరోజు సందర్భంగా మోదీ కీలక విజ్ఞప్తి..!



**నమస్తే హైదరాబాద్ :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం (అక్టోబర్ 7) రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. పుతిన్ 73వ పుట్టినరోజు సందర్భంగా ప్రధాని మోదీ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు మంచి ఆరోగ్యం, అన్ని ప్రయత్నాలలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా, ఇద్దరు నాయకులు భారతదేశం-రష్యా మధ్య కొనసాగుతున్న ద్వైపాక్షిక ఎజెండా పురోగతిని సమీక్షించారు. పరస్పర సహకారం, భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకోవడానికి తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.భారతదేశం-రష్యా ప్రత్యేక, విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రధాన మంత్రి మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ నిబద్ధత వ్యక్తం చేశారు. ఈ భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం ద్వారా రెండు దేశాల ప్రాముఖ్యత స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి మోదీ అధ్యక్షుడు పుతిన్‌ను భారతదేశాన్ని సందర్శించమని ఆహ్వానించారు. 23వ భారతదేశం-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ఆయనను స్వాగతించాలనే కోరికను వ్యక్తం చేశారు. ఈ శిఖరాగ్ర సమావేశం రెండు దేశాల మధ్య సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి ఒక ముఖ్యమైన అవకాశం అవుతుంది.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత పుతిన్ భారతదేశానికి ఇది తొలి పర్యటన అవుతుంది. 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశానికి ఆయన భారతదేశానికి వస్తున్నట్లు సమాచారం. అయితే, ఆయన భారతదేశ పర్యటన తేదీని ఇంకా ప్రకటించలేదు. పుతిన్ గతంలో 2021లో భారతదేశాన్ని సందర్శించారు.సెప్టెంబర్ 17న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన సంగతి తెలిసిందే.. దీనికి ప్రతిస్పందనగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ "%శ%"లో పోస్ట్ చేసి, "నా స్నేహితుడు అధ్యక్షుడు పుతిన్, నా 75వ పుట్టినరోజు సందర్భంగా మీ ఫోన్ కాల్, హృదయపూర్వక శుభాకాంక్షలకు ధన్యవాదాలు. మా ప్రత్యేక, విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఉక్రెయిన్ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి భారతదేశం అన్ని విధాలుగా దోహదపడటానికి సిద్ధంగా ఉంది." అంటూ పేర్కొన్నారు. రష్యా ప్రస్తుత అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అక్టోబర్ 7, 1952న లెనిన్‌గ్రాడ్‌లో జన్మించారు. రెండవ ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీ ముట్టడిలో ఈ నగరం చాలా నష్టపోయింది. ఈ యుద్ధంలో వ్లాదిమిర్ పుతిన్ తండ్రి వ్లాదిమిర్ స్పిరిడోనోవిచ్ పుతిన్, తల్లి మరియా ఇవనోవ్నా షెలోమోవా సహా చాలా మంది గాయపడ్డారు.

# మీ అకౌంట్లో రూ.2000 పడ్డాయా?



ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన 21వ విడత తదుపరి విడత వచ్చే అవకాశం ఉంది. ఈ విషయంలో ఈ పథకం లబ్ధిదారులు తదుపరి విడతకు అర్హులో కాదో తెలుసుకోవాలనుకుంటున్నారు. దీన్ని తనిఖీ చేయడానికి ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలి. దీని తర్వాత లబ్ధిదారుడి స్థితి ఎంపికపై క్లిక్ చేయాలి. దాని తర్వాత రిజిస్ట్రేషన్ నంబర్ లేదా మొబైల్ నంబర్‌ను నమోదు చేయాలి. ఈ దశను అనుసరించి వివరాలను నమోదు చేసి ఆపై గెట్ డేటా ఎంపికపై క్లిక్ చేయాలి.మీ పేరు పక్కన "అప్రూవల్" అని మీరు చూడగలిగితే, వాయిదా త్వరలో మీ ఖాతాకు జమ అవుతుందని అర్థం. అయితే, "పెండింగ్" లేదా "రిజక్టెడ్" కనిపిస్తే, వాయిదా ఏదో కారణం చేత నిలిపివేయబడిందని అర్థం. అటువంటి సందర్భంలో మీరు దాని వెనుక ఉన్న కారణాన్ని కనుగొని అవసరమైన దశలను పూర్తి చేయాలి. కిసాన్ యోజన 21వ విడత మీ ఖాతాకు జమ కాకపోతే, మీరు ముందుగా వెబ్‌సైట్‌లో మీ బ్యాంక్ ఖాతా, ఆధార్ నంబర్‌ను తనిఖీ చేయాలి. ఆధార్ నంబర్ లేదా బ్యాంక్ వివరాలలో లోపాల కారణంగా చెల్లింపులు బ్లాక్ చేయబడిన అనేక సందర్భాలు ఉన్నాయి. సమీపంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం లేదా %జూజ% కేంద్రంలో ఫిర్యాదు చేసే అవకాశం కూడా ఉంది.

వ్యవసాయ శాఖ కార్యాలయం లేదా %జూజ% కేంద్రంలోని అధికారులు మీ వివరాలను నవీకరిస్తారు. ప్రత్యామ్నాయంగా, లబ్ధిదారులు తమ వాయిదా స్థితి గురించి పూర్తి సమాచారాన్ని పొందడానికి ప్రధాన మంత్రి కిసాన్ హెల్ప్‌లైన్ నంబర్ 155261 లేదా 1800115526 కు కూడా కాల్ చేయవచ్చు. దేశ జనాభాలో 50 శాతానికి పైగా వ్యవసాయం లేదా దానికి సంబంధించిన కార్యకలాపాలపై ఆధారపడి ఉన్నారని గమనించాలి. చాలా మంది రైతులు తమ ఇంటి ఖర్చులను సౌకర్యవంతంగా భరించడానికి వ్యవసాయం ద్వారా తగినంత సంపాదించలేకపోతున్నందున, వ్యవసాయ కార్యకలాపాలలో రైతులకు సహాయం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజనను ప్రారంభించింది.

# కల్తీ మద్యానికి మూల విరాట్ జగనే

**నమస్తే హైదరాబాద్ :** వైసీపీ హయాంలో కల్తీ లిక్కర్ మాఫియాకు మూల విరాట్‌గా ఉన్న జగన్ రూ.3,500 కోట్లు కొల్లగొట్టారని మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ విమర్శించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 'కల్తీ మద్యం విషయంలో సీఎం చాలా కఠినంగా ఉన్నారు. కేవలం ఆరోపణలు వచ్చినందుకే ఇద్దరు పార్టీ నాయకులను సస్పెండ్ చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అధికారికంగానే కల్తీ మద్యం వ్యాపారం జరిగింది. ఆ పార్టీ నేతలు విచ్చలవిడిగా కల్తీ మద్యం వ్యాపారాలు చేశారు. చాలా మంది జైలు పాలయ్యారు. వారిలో ఎంత మందిని జగన్ సస్పెండ్ చేశారు? కల్తీ మద్యం కేసులో జైలుకు వెళ్లిన వారిని స్వాతంత్ర సమరయోధుల్లా భావించి పరామర్శించిన వ్యక్తి జగన్. అలాంటి వ్యక్తి నేడు ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికలకు ముందు కొందరు వైసీపీ కోవర్టులు టీడీపీలో చేరారు. వారివల్లే పార్టీకి చెడ్డ పేరు వస్తోంది. జే బ్రాండ్ల మద్యంలో విష పూరిత పదార్థాలు ఉన్నట్టు చెన్నై,



బెంగళూరుతోపాటు అమెరికాలోని ప్రముఖ ల్యాబ్‌లు నిర్ధారించాయి. అయినా వైసీపీ ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోలేదు?' అని పంచుమర్తి ప్రశ్నించారు.

# వ్యవసాయ రంగంలో డ్రోన్లు



**నమస్తే హైదరాబాద్ :** ఇతర రంగాల్లో మాదిరిగానే వ్యవసాయ రంగంలో కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం పెరుగుతున్నది. ఇందులో భాగంగా పురుగు మందుల పిచికారీ, ద్రవ రూపంలో వుండే రసాయన, జీవన ఎరువులను చల్లడానికి డ్రోన్లను వాడుతున్నారు. తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో మందులు, ఎరువులను వేసుకోవచ్చని బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం యాంత్రీకరణ శాస్త్రవేత్త శ్రీకాంతగౌడ చెబుతున్నారు. భవిష్యత్తులో డ్రోన్ టెక్నాలజీతో భారత వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని ఆయన అంటున్నారు. వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఆయన వెల్లడించిన వివరాలిలా వున్నాయి.

పొలాల్లో పనులు చేసే కూలీల సంఖ్య రానురాను తగ్గిపోతున్న. దీనివల్ల కూలి రేట్లు పెరిగిపోయి పంట సాగు వ్యయం అధికం అవుతున్నది. దీనివల్ల రైతులకు ఆర్థికంగా భారం పడుతున్నది. విత్తనాలు/ వరినాట్లు వేయడం, కలుపుతీత, పంట కోత, నూర్పిడి వంటి పనులు చేయడానికి ఇప్పటికే యంత్రాలను వినియోగిస్తున్నార. ఇప్పుడు పురుగు మందుల పిచికారీ, రసాయన/ జీవన ఎరువులు పిచికారీ చేయడానికి డ్రోన్లు అందుబాటులోకి వచ్చాయి. తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో ఎక్కువ విస్తీర్ణంలో వీటిని పిచికారీ చేయవచ్చు. పైగా పొలం అంతటా ఒకే రీతిలో మందు పిచికారీ అవుతుంది. పది లీటర్ల మందు నీరు పట్టే ట్యాంకు వున్న డ్రోన్ సాయంతో ఒక ఎకరా విస్తీర్ణంలో గరిష్ఠంగా పది నిమిషాల్లో పిచికారీ చేయవచ్చు. కూలీలతో మందును పిచికారీ చేయించే సమయంతో పోలిస్తే ఇది నాలుగు శాతమే! మొత్తంగా 96 శాతం సమయం, 90 శాతం నీటిని ఆదా చేస్తాయి. అంతేకాక మొక్కల అన్ని భాగాలకు సమానంగా మందు తగులుతుంది. తద్వారా తెగుళ్లు త్వరగా నియంత్రణ అవుతాయి. దీనివల్ల పురుగు మందుల ఖర్చులు తగ్గి, ఆశించిన స్థాయిలో పంట దిగుబడి వస్తుంది. వరి, చెరకు, పత్తి, మొక్కజొన్న, ఉద్యాన పంటలకు డ్రోన్లతో మందులను పిచికారీ చేయవచ్చు. కొండవాలు ప్రదేశాల్లో (టెర్రస్ ఫార్మింగ్) పంటలు సాగు చేసే ఏజెన్సీ ప్రాంతంలో డ్రోన్ల వినియోగం మంచి ఫలితాలను ఇస్తుంది. డ్రోన్లతో పురుగు మందులను పిచికారీ చేయడం వల్ల రైతులపై మందుల ప్రభావం ఒక్క శాతం కూడా పడదు. డ్రోన్‌లపై 40 శాతం సబ్సిడీవ్యవసాయ రంగంలో వినియోగించే డ్రోన్ల ఖరీదు రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు వుంటుంది. ఐదుగురు రైతులను ఒక బృందంగా ఏర్పడి, వ్యవసాయ శాఖ కార్యాలయం/ రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకొని డ్రోన్ కొనుగోలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ ఇస్తుంది. బ్యాంకుల నుంచి 50 శాతం రుణం అందిస్తారు. మిగిలిన 10 శాతం ఖర్చును మాత్రమే రైతులు చెల్లించాల్సి వుంటుంది. డ్రోన్ల నిర్వహణ, వినియోగంపై గుంటూరులోని డాక్టర్ ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం లేదా అమరావతిలో 12 రోజులపాటు ఉచితంగా శిక్షణ ఇస్తారు. మరింత సమాచారం కోసం 84311 05162 (శ్రీకాంతగౌడ) నంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు.

# మళ్లీ.. విషపు ఈగలు

**నమస్తే హైదరాబాద్** చూడ్డానికి తేనెటీగలానే ఉంటుంది. తేనెటీగలానే ఈ.. ఈగ కుడితే కూడా భరించలేని నొప్పితో విలవిల్లాడిపోవడం ఖాయం. కొద్దిసేపటికి కళ్లు తిరగడం, సొమ్మసిల్లిపడిపోవడం వంటివి చకచకా జరిగిపోతాయి. సకాలంలో వైద్యం అందకపోతే ప్రాణాలు కూడా పోతాయి. ఇంతటి ప్రమాదకరమైన విషపు ఈగలు మళ్లీ తీర ప్రాంతానికి వచ్చేశాయి. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం, మొగల్తూరు మండలాల్లోని సముద్ర తీర ప్రాంతాల్లోని తాటి, కొబ్బరి చెట్లు, కొన్ని తోటల్లోని మామిడిచెట్లపై ఇలాంటి ఈగల పుట్ట(గూళ్లు)లు దర్శనమిస్తున్నాయి. వీటిని చూసిన ప్రజలు భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. ఒంటరిగా తోటలు, సముద్ర ఒడ్డుకు వెళ్లేందుకు సాహసించడం లేదు. ప్రస్తుతం ఈ రెండు మండలాల్లో రెండు చోట్ల గూళ్లను గుర్తించారు. రెండేళ్ల క్రితం నరసాపురం మండలం గొంది గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న ఇద్దరు కార్మికుల్ని విషపు ఈగలు కుట్టాయి. వారిలో ఒకరు చికిత్స పొందుతూ పాలకొల్లు ఆస్పత్రిలో మృతి చెందగా మరొకరు భీమవరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ప్రాణాలతో బయటపడ్డాడు. గతంలో వేములదీవి గ్రామంలోనూ ఇలాగే వీటిబారినపడి ఓవ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. కేపీపాలెం గ్రామంలో మరో వ్యక్తికి సకాలంలో వైద్యం పొంది ప్రాణాలతో బయటపడ్డాడు. ఒక పుట్టతో.. నెలలో రెండు మూడు!ఏదో ఒకటి రెండు చోట్ల ఈగల గూళ్లు ఉన్నాయని వదిలేస్తే.. వీటి సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతుంది. గూళ్లు కట్టి వాటిల్లో పిల్లల్ని పెట్టడం సర్వసాధారణం. అలా విస్తరించుకుంటూ వెళతాయి. ఎక్కువగా తోటలు, సముద్ర తీర ప్రాంతంలోని తాటి, ఈత చెట్లపైనే గూళ్లు కడతాయి. పదేళ్ల క్రితం ఓఎన్‌జీసీ సహకారంలో అప్పటి అధికారులు వీటిని సామూహికంగా నిర్మూలించారు. శాస్త్రవేత్తలు, వైద్యుల సూచనలు పాటించి ముందుగా చెట్లపై ఉన్న గూళ్లపై మత్తుతో కూడిన మందులు చల్లారు. ఆ తరువాత మంటలు పెట్టి దహనం చేశారు. కొంత కాలం వరకు వీటి జాడ లేదు. మళ్లీ రెండేళ్ల క్రితం దర్శనమిచ్చాయి. కొన్ని చోట్ల ఇదే పద్ధతిలో నిర్మూలించారు. మళ్లీ ఇవి కనిపించడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.సకాలంలో వైద్యం చేయించుకోవాలి...ఈగలు కుడితే అశ్రద్ధ తగదు. సకాలంలో వైద్యుల్ని సంప్రదించాలి. లేకపోతే ప్రాణాలకే ముప్పు. అదే రెండు మూడు ఈగలు కుడితే ప్రమాదం ఇంకా తీవ్రంగా ఉంటుంది. పాము కరిస్తే... విషం పైకి పాకకుండా బలంగా తాడు కట్టి నివారించవచ్చు. కానీ ఈగ కుడితే అలా అరికట్టలేం. విషం క్షణాల్లో శరీరమంతా పాకేస్తుంది. అందుకే ప్రాణాలు పోవడం, లేదంటే పల్స్ పడిపోయి ప్రాణపాయస్థితి వంటి ప్రమాదం జరగొచ్చు.

# నెల్లూరులో జంట హత్యల కలకలం

**నమస్తే హైదరాబాద్** నగరంలో జంట హత్యలు కలకలం రేపాయి. రంగనాయకులపేట తిక్కన పార్కు ప్రాంతంలో ఇద్దరు గుర్తుతెలియని యువకుల దారుణహత్యకు గురయ్యారు. అటుగా వెళ్తున్న స్థానికులు మృతదేహాలను చూసి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్రైమ్ స్పాట్‌ను పరిశీలించారు. ఇద్దరు యువకులని దుండగులు కర్రలతో కొట్టిచంపి, పెన్నానదిలో పడేసినట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం.. ఇద్దరు యువకులను గుర్తు తెలియని వ్యక్తులు కర్రలతో కొట్టి హత్య చేసినట్లు తెలిపారు. సంఘటన స్థలంలో విరిగిన కర్రలు, రక్తపు మరకలు గుర్తించినట్లు పేర్కొన్నారు. గ్రూపుల మధ్య పాతకక్ష్యలే కారణమనే పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# షీ టీమ్స్,సైబర్ నేరాలపై అవగాహన- కోదాడ టౌన్ పీస్ పరిధి






**నమస్తే హైదరాబాద్ :** ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ సబ్ డివిజన్ డీస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని భారత్ పబ్లిక్ స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు షీ టీమ్స్, సైబర్ నేరాలపైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. అట్టి కార్యక్రమంలో ఎస్ ఐ మల్లేష్ మాట్లాడుతూ మహిళలపై వేధింపులు జరిగితే షీ టీం వాట్సాప్ నెంబర్‌లి8712686056 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు."టీ సేఫ్" యాప్ పై మహిళలు అవగాహన కలిగియుండాలని అన్నారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మంత్రిప్రగడ శ్రీధర్ బాబు, షి టీమ్ సిబ్బంది కవిత, సాయి జ్యోతి, నాగేంద్ర బాబు, విద్యార్థి విద్యార్థినులు మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయనిలు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి పట్టణంలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన శాసనసభ్యులు కన్నా



**నమస్తే హైదరాబాద్** రామాయణాన్ని మధుర కావ్యంగా మలిచి జాతికి సన్మార్గన్ని నిర్దేశించిన మహనీయుడు శ్రీ వాల్మీకి మహర్షి అని సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మినారాయణ అన్నారు.

శ్రీ వాల్మీకి మహర్షి జయంతి పురిష్కరించుకున్న సందర్భంగా సత్తెనపల్లి పట్టణం 12వ వార్డులో ఉన్న ఆయన విగ్రహానికి మంగళవారం పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం చిన్నారులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తల సమావేశంలో పిల్లల సంరక్షణ మరియు దత్తతపై అవగాహన





**నమస్తే హైదరాబాద్ :** మంగళవారం సూర్యాపేట జిల్లా కోదాడ నియోజక వర్గం మునగాల మండలం లో మండల ప్రాథమిక కేంద్రం లో ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బాలరక్ష భవన్ సిబ్బంది మీరా, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సమావేశంలో మీరా మాట్లాడుతూ, అక్రమ దత్తత కేసులు చాలా సీరియస్ అంశమని, ఈ విషయంపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఇలాంటి ఘటనల గురించి తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో మునగాల మండల వైద్యాఅధికారి , హెల్త్ సూపర్వైజర్, హెల్త్ అసిస్టెంట్, క్షేత్రస్థాయి వైద్య శాఖ సిబ్బంది, మరియు బాలరక్ష భవన్ సిబ్బంది పాల్గొని బాలల సంరక్షణ , పరిరక్షణ మరియు అక్రమ దత్తత విషయాలపై అందరూ దృష్టి సారించి పని చేయాలని చెప్పటం జరిగింది.

# సంచలన తీర్పు..ముద్దాయికి 20 సంవత్సరాలు జైలు శిక్ష!



**నమస్తే హైదరాబాద్ ::**మండలం మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 2021 వ సంవత్సరంలో జనవరి నెలలో మైనర్ బాలికపై గురజాల మహేష్ అనే యువకుడు అత్యాచారానికి పాల్పడుతుండగా బాలిక తల్లిదండ్రులు అక్కడికి చేరుకునే లోపు పరారయ్యాడు. అయితే సదరు బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పట్లో కేసు నమోదు చేశారు. అప్పట్లో ఒంగోలు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి ధనుంజయ నాయుడు నేర స్థలాన్ని పరిశీలించి సాక్షాలను సేకరించారు మంగళవారం డి.ఎస్.పి మహమ్మద్ మెయిన్ పర్యవేక్షణలో సీఐ మల్లికార్జున రావు, ఎస్సై మహమ్మద్ రఫీ కోర్టు లైజనింగ్ సిబ్బంది స్వామి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు నారాయణలు ముద్దాయిని కోర్టుకు తీసుకువచ్చి హాజరపరిచారు. ఈ సందర్భంగా సాక్షాదారాలతో నేరం రుజువు కావడంతో ఒంగోలుప్రత్యేక కోర్టు న్యాయమూర్తి శైలజ ముద్దాయికి 20 సంవత్సరాలు కఠిన కారాగారా శిక్ష, 12 వేల రూపాయలు నగదు జరిమానా విధించడంతోపాటు ప్రభుత్వం బాలికకు మూడు లక్షల రూపాయలు నగదు పరిహారం చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉమామహేశ్వర్ ముద్దాయికి శిక్ష పడేలా చేసి బాలికకు న్యాయం చేసిన పోలీస్ అధికారులు సిబ్బందిని అభినందించారు.

# ఏసీబీ కోర్టు ఉత్తర్వులతో.. మద్యం దర్యాప్తునకు దెబ్బ



**నమస్తే హైదరాబాద్** మద్యం కుంభకోణం కేసులో నిందితులకు బెయిల్ మంజూరు చేసే విషయంలో ఏసీబీ కోర్టు న్యాయాధికారి చట్టంలో లేని విధానాలు అనుసరిస్తున్నారని సీఐడీ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా హైకోర్టుకు నివేదించారు. కేసు దర్యాప్తు దశలో ఉండగానే వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి (ఏ-4) నిర్దోషి, నిజాయితీపరుడు అనేలా బెయిల్ ఉత్తర్వుల్లో ఏసీబీ కోర్టు పలు అంశాలను ప్రస్తావించిందన్నారు. మద్యం కుంభకోణం వ్యవహారంలో మిథున్‌రెడ్డి కీలక సూత్రధారి అని చెప్పేందుకు చూపిన ఆధారాలను పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. ఈ తీర్పులోని అంశాల ఆధారంగా ఇతర నిందితులు కూడా బెయిల్ మంజూరు చేయాలని కోరే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో బెయిల్ ఉత్తర్వుల్లో ఏసీబీ కోర్టు ప్రస్తావించిన పలు అంశాల అమలును నిలుపుదల చేయాలని కోరారు. మిథున్‌రెడ్డి ఇప్పటికే బెయిల్‌పై విడుదలయ్యారని, నోటీసులు జారీ చేసి ఆయన వాదన కూడా వినాల్సిన అవసరం ఉందని హైకోర్టు గుర్తుచేసింది. ఆయనకు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో నిందితులు ధనుంజయరెడ్డి (ఏ-31), కృష్ణమోహన్‌రెడ్డి(ఏ-32), బాలాజీ గోవిందప్ప(ఏ-33)లకు డీఫాల్ట్ బెయిల్, మిథున్‌రెడ్డికి బెయిల్ మంజూరు విషయంలో ఏసీబీ కోర్టు న్యాయాధికారి తీసుకున్న నిర్ణయాలు పరస్పర విరుద్ధంగా ఉన్నాయని చెబుతున్న నేపథ్యంలో.. లోతుగా విచారణ జరిపి నిర్ణయం వెల్లడిస్తామని పేర్కొంది. తదుపరి విచారణను ఈ నెల 9వ తేదీకి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి సోమవారం ఉత్తర్వులు జారీచేశారు.మొదట అలా.. తర్వాత వేరేలా.. మద్యం కేసులో మిథున్‌రెడ్డికి బెయిలిస్తూ విజయవాడ ఏసీబీ కోర్టు గత నెల 29న ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ సీఐడీ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సోమవారం ఈ వ్యాజ్యం విచారణకు రాగా దర్యాప్తు సంస్థ తరఫున సీనియర్ న్యాయవాది లూథ్రా వాదనలు వినిపించారు. ‘మిథున్‌రెడ్డి మొదట వేసిన బెయిల్ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు ఆగస్టు 18న కొట్టివేసింది. పదిరోజులు కూడా గడవక ముందే ఆయన రెండో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. మొదట వేసిన బెయిల్ పిటిషన్ కొట్టివేసిన అనంతరం పరిస్థితుల్లో ఎలాంటి మార్పూ లేదు. పరిస్థితుల్లో మార్పు లేకుండా బెయిలివ్వకూడదనేది న్యాయసూత్రం. దీనిని పాటించకుండా ఏసీబీ కోర్టు మిథున్‌రెడ్డికి బెయిల్ మంజూరు చేసింది. మద్యం కుంభకోణంలో మిథున్‌రెడ్డి పాత్రకు సంబంధించిన ఆధారాలను మొదటి బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా కోర్టు ముందుంచాం. సీఆర్‌పీసీ సెక్షన్లు 161, 164 కింద రికార్డు చేసిన వాంగ్మూలాలను, గూగుల్ టేకౌట్, ఇతర సాంకేతిక ఆధారాలను పరిగణనలోకి తీసుకుని మొదటి బెయిల్ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు కొట్టివేసింది. 10 రోజులు కూడా గడవకముందే వేసిన రెండో బెయిల్ పిటిషన్‌లో సెక్షన్ 161 కింద రికార్డు చేసిన వాంగ్మూలాలను.. మిథున్‌రెడ్డి పాత్రను నిర్ధారించే ఆధారాలుగా పరిగణించలేమని కోర్టు ఉత్తర్వుల్లో ప్రస్తావించింది. మిథున్‌రెడ్డి కింగ్‌పిన్ అంటూ సెక్షన్ 164 కింద రికార్డు చేసిన వాంగ్మూలాలను పరిశీలించలేదు’ అని తెలిపారు.


# సినిమా



## పవన్‌కు ప్రియురాలిగా, మహేష్‌కు అక్కగా నటించిన ఏకైక టాలీవుడ్ హీరోయిన్ ఎవరో తెలుసా?



ప్రస్తుతం టాలీవుడ్ లో ఉన్న టాప్ హీరోల్లో పవన్ కల్యాణ్, మహేష్ బాబులు కూడా ఒకరు. ఒకరేమో పవర్ స్టార్ గా అభిమానుల మన్ననలు అందుకుంటుంటే మరొకరు సూపర్ స్టార్ గా ఫ్యాన్స్ హృదయాల్లో నిలిచిపోయాడు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ ఓజీ సక్సెస్ జోష్ లో ఉన్నారు. మరోవైపు మహేష్ బాబు రాజమౌళి సినిమా షూటింగ్ లో బిజి బిజీగా ఉంటున్నాడు. కాగా పవన్ కల్యాణ్, మహేష్ బాబుల పక్కన ఎంతో మంది స్టార్ హీరోయిన్స్ నటించాడు. బాలీవుడ్ అందాల తారలు కూడా ఈ స్టార్ హీరోలతో రొమాన్స్ చేశారు. ముఖ్యంగా పవన్ కల్యాణ్ రాశి, దేవయాని, కీర్తి రెడ్డి, అమిషా పటేల్, భూమిక, శ్రుతి హాసన్, ఇలియానా, పార్వతి మెల్టన్, త్రిష, తమన్నా, సమంత, కాజల్ అగర్వాల్ ఇలా ఎంతో మంది హీరోయిన్లతో కలిసి నటించాడు. వీరిలో చాలా మంది ముద్దుగుమ్మలు మహేష్ తో కూడా రొమాన్స్ చేసిన వారే. అయితే ఓ సినిమాలో పవన్ కల్యాణ్ కు ప్రియురాలిగా నటించిన ఓ హీరోయిన్, కొన్నేళ్ల తర్వాత మరో సినిమాలో మహేష్ బాబుకు అక్కగా నటించింది. ఈ రెండు సినిమాల్లోనూ ఈ అమ్మడి పాత్రలు బాగా హైలెట్ అయ్యాయి. సినిమాలు కూడా బ్లాక్ బస్టర్స్ గా నిలిచాయి. ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరనుకుంటున్నారా? తొలిప్రేమ హీరోయిన్ కీర్తి రెడ్డి.పవన్ కల్యాణ్ కెరీర్ లో ఎవర్ గ్రీన్ లవ్ స్టోరీగా నిలిచిన చిత్రం తొలిప్రేమ. కరుణాకరన్ తెరకెక్కించిన ఈ మూవీలో కీర్తి రెడ్డి హీరోయిన్ గా నటించింది. పవన్ ప్రేమించే అను పాత్రలో అద్భుతంగా నటించింది. ఈ సినిమాలో కీర్తి అందం, అభినయానికి అప్పటి కుర్రకారు ఫిదా అయిపోయారు. దీని తర్వాత చాలా సినిమాల్లో హీరోయిన్ గా చేసిందీ అందాల తార. అయితే తొలిప్రేమ అంతటి సక్సెస్ ఇవ్వలేకపోయాయి. దీంతో అర్జున్ సినిమాలో మహేష్ అక్క పాత్రలో నటించింది కీర్తి. ఇందులో మీనాక్షి పాత్రలో అద్భుత అభినయానికి ఫిల్మ్‌ఫేర్ అవార్డు కూడా అందుకుంది.కాగా అక్కినేని హీరో సుమంత్ ని ప్రేమించి పెళ్లి చేసుకుంది కీర్తి రెడ్డి. అయితే కొన్ని కారణాలవల్ల వీరిద్దరూ విడిపోయారు. ఆ తరువాత కీర్తి రెడ్డి మరొకరిని పెళ్లి చేసుకొని విదేశాల్లో సెటిలైందని సమాచారం. ప్రస్తుతం ఈ అమ్మడు సినిమాలతో పాటు సోషల్ మీడియాకు దూరంగా ఉంటోంది.





## ఈ ఐదు ఆహారపు అలవాట్లు చాలా డేంజర్!

దేశంలో పెరుగుతున్న ఊబకాయం మహమ్మారి, సంబంధిత జీవక్రియ వ్యాధులకు అనారోగ్యకరమైన ఆహార విధానాలు ప్రధాన ఇంధనం అని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ మరోసారి హెచ్చరించారు.ప్రకారం భారతదేశంలో 56 శాతం కంటే ఎక్కువ బరువు సరైన ఆహారం లేకపోవడం వల్లే వస్తుంది. కోహెూర్ట్, ఇతర జాతీయ సర్వేల నుండి వచ్చిన డేటా గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఊబకాయం, కేంద్ర కొవ్వు వేగంగా పెరుగుతున్నాయని చూపిస్తుంది. కానీ నిపుణులు ప్రధాన దోషులుగా సూచించే ఆహారపు అలవాట్లు ఏమిటి? హెచ్చరించే ఐదు ఆహారపు అలవాట్లు క్రింద ఉన్నాయి, ఇవి ఎక్కువ మంది భారతీయులను ఊబకాయానికి గురి చేస్తున్నాయి.అధ్యయనాలు భారతీయులు తమ రోజువారీ కేలరీలలో 62 శాతం వరకు కార్బోహైడ్రేట్ల నుండి పొందుతారని సూచిస్తున్నాయి. తరచుగా తెల్ల బియ్యం, పిండిచేసిన ధాన్యాలు, చక్కెరలు వంటి శుద్ధి చేసిన ఆహారాల రూపంలో తీసుకుంటారు. ఈ దీర్ఘకాలిక కార్బ్ అదనపు, ముఖ్యంగా నాణ్యత లేని కార్బోహైడ్రేట్ల నుండి, ఇన్సులిన్ నిరోధకత, కొవ్వు పేరుకుపోవడంతో బలంగా ముడిపడి ఉంది. వేగంగా జీర్ణమయ్యే కార్బోహైడ్రేట్ల నుండి ఇన్ని కేలరీలు తీసుకోబడినప్పుడు, అదనపు గ్లూకోజ్ కొవ్వుగా నిల్వ చేయబడుతుంది. క్రమంగా ఈ అసమతుల్యత బరువు పెరగడం, విసెరల్ కొవ్వు నిక్షేపణ, జీవక్రియ ఒత్తిడికి దారితీస్తుంది.2. తక్కువ ప్రోటీన్ వినియోగం భారతదేశంలోని చాలా ప్రాంతాలలో అధిక కార్బోహైడ్రేట్ తీసుకోవడం సర్వసాధారణం అయితే, అలాగే చాలా ప్రాంతాలలో ప్రోటీన్ వినియోగం సాధారణంగా చాలా తక్కువగా ఉంటుంది. అదే నివేదికలు కార్బోహైడ్రేట్లు ప్రధాన పాత్ర పోషిస్తున్నప్పటికీ, ప్రోటీన్లు సగటు కేలరీల వినియోగంలో 12 శాతం కంటే ఎక్కువ ఉండవని సూచిస్తున్నాయి. తక్కువ ప్రోటీన్ కలిగిన ఆహారాలు తగినంత సంతృప్తి, కండరాల కణజాల నిర్వహణకు సరిపోవు. ప్రోటీన్ లేకపోవడం వల్ల శరీర కొవ్వును జోడించడం సులభం, లీన్ బాడీ మాస్‌ను నిలబెట్టుకోవడం లేదా పెంచుకోవడం చాలా కష్టం.

3. ప్రాసెస్ చేసిన ఆహారం

ప్యాక్ చేసిన భోజనం, తీపి పానీయాలు, వేయించిన ఆహారాలు, చాక్లెట్లు, కేకులను క్రమం తప్పకుండా తీసుకోవడం అనేది వేగంగా విస్తరిస్తున్న ఆహార ప్రమాదాలలో ఒకటి. ఈ ఆహారాలు కేలరీలు ఎక్కువగా, ఫైబర్ తక్కువగా ఉంటాయి, ట్రాన్స్ ఫ్యాట్స్, చక్కెరలు, ఉప్పుతో నిండి ఉంటాయి. అధిక అల్పాహారం, అల్ట్రా-ప్రాసెస్డ్ ఆహారాలను క్రమం తప్పకుండా జోడించడం %×జవీ=%, పోషకాహార సిఫార్సులచే హెచ్చరింపబడలేదు ఎందుకంటే అవి కేంద్ర స్థూలకాయం, జీవక్రియ ప్రమాదానికి అసమానంగా దోహదం చేస్తాయి.

4. క్రమరహిత భోజన విధానాలు

భోజనం చేయకపోవడం, రాత్రి ఆలస్యంగా తినడం, రోజంతా అనారోగ్యకరమైన ఆహారాన్ని తినడం వల్ల శరీర జీవక్రియ చక్రం దెబ్బతింటుంది. దీని ఫలితంగా అధిక కేలరీల తీసుకోవడం, ఇన్సులిన్ సెన్సిటివిటీ రాజీపడటం, పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోతుంది. %×జవీ=% సిఫార్సులు నిర్మాణాత్మక భోజనాలను (2%-%3 సమతుల్య భోజనం) హైలైట్ చేస్తాయి, యాదృచ్ఛికంగా చిరుతిళ్లు తినకూడదు.

5. పండ్లు, కూరగాయలు, ఆహార ఫైబర్ తీసుకోవడం సరిపోదు

చాలా మంది భారతీయ ఆహారాలలో ఇప్పటికీ తాజా పండ్లు, తృణధాన్యాలు, చిక్కుళ్ళు, అధిక ఫైబర్ ఆహారాలు తక్కువగా ఉన్నాయి. ఇవి లేకపోవడం వల్ల గ్లైసెమిక్ నియంత్రణ సరిగా ఉండదు, సంతృప్తి తగ్గడం, జీవక్రియ ప్రయోజనం తగ్గుతుంది. 17-పాయింట్ల ఆహార మార్గదర్శకాలు రోజుకు 400 గ్రాముల కూరగాయలు, 100 గ్రాముల పండ్లను సిఫార్సు చేస్తున్నాయి.




## గుమ్మడి గింజలు పురుషులకు ఓ వరం..

గుమ్మడికాయ గింజలు పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఇందులో ఫైబర్, ప్రోటీన్, ఖనిజాలు, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు, జింక్, ఐరన్, ప్రోటీన్, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ ఎ ఉంటాయి. శరీరంలోని క్యాన్సర్ కణాలను తొలగించవచ్చని అనేక ప్రయోగాలు చూపించాయి. ఇది మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌ను, పురుషులలో ప్రోస్టేట్ క్యాన్సర్‌ను నివారిస్తుంది.శరీరంలోని క్యాన్సర్ కణాలను తొలగించవచ్చని అనేక ప్రయోగాలు చూపించాయి.ఇందులో అధిక మొత్తంలో జింక్ ఉండటం వల్ల ఇది మన రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దీనిని తీసుకోవడం ద్వారా శరీరంలోని ఎంజైమ్‌లు మరింత చురుగ్గా మారతాయి. ఏదైనా ఇన్ఫెక్షన్‌తో పోరాడుతాయి. జింక్జుట్టు, చర్మానికి ప్రయోజనకరంగా ఉంటుంది. దీనిని తీసుకుంటే గాయాలు త్వరగా మానడం ప్రారంభిస్తాయి. దీనితో పాటు ఉదయం గుమ్మడికాయ గింజల నీరు తాగడం వల్ల మీ జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పురుషులు గుమ్మడికాయ గింజలను క్రమం తప్పకుండా తీసుకుంటే, వారి సంతానోత్పత్తి మెరుగుపడుతుంది. అలాగే ఇందులో ఉండే జింక్ సంతానోత్పత్తి సమస్యలను తొలగిస్తుంది.

ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. డయాబెటిక్ రోగులకు వరం. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఉదయం గోరువెచ్చని నీటితో గుమ్మడికాయ గింజల పొడిని తినడం ప్రయోజనకరం. తరచుగా ఈ గింజలు తీసుకోవడం వల్ల మంచి నిద్రలేమి దూరం అవుతుంది.

## ముషీర్ ఖాన్ వర్సెస్ పృథ్వీ షా..! మైదానంలో పెద్ద గొడవ.. ఏం జరిగిందంటే?

రాబోయే రంజీ ట్రోఫీ సీజన్‌కు ముందు జరిగిన మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్‌లో మహారాష్ట్ర తరఫున అద్భుతమైన సెంచరీ చేసిన తర్వాత పృథ్వీ షా ముంబై ఆటగాళ్లతో తీవ్ర వాగ్వాదానికి దిగాడు. ముంబై నుంచి మహారాష్ట్రకు మారిన తర్వాత తన మాజీ జట్టు ముంబైతో తొలిసారి ఆడుతున్న పృథ్వీ షా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఈ సంవత్సరం ప్రారంభంలో ముంబై నుండి నో-అబ్జెక్షన్ సర్టిఫికేట్ పొందిన తర్వాత షా మహారాష్ట్ర జట్టుకు మారిన విషయం తెలిసిందే.అయితే షా అవుట్ అయిన తర్వాత పెవిలియన్‌కు వెళ్తున్నప్పుడు ఈ వాగ్వాదం చోటు చేసుకుంది. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఒక వీడియోలో ముంబై ఆటగాడు ముషీర్ ఖాన్, పృథ్వీ షాకు మధ్య గొడవ అయినట్లు తెలుస్తోంది. అంపైర్లు జోక్యం చేసుకునే ముందు షా తన బ్యాట్ చూపిస్తూ బెదిరించాడు. అంపైర్లు, ఇతర ఆటగాళ్లు మధ్యలో జోక్యం చేసుకోవడంతో వివాదం సద్దుమణిగింది. రంజీ ట్రోఫీ 2025-26 సీజన్‌కు ముందు పూణేలోని స్టేడియంలో జరిగిన మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్‌లో బుచ్చి బాబు ఇన్విటేషనల్ టోర్నమెంట్‌లో షా తన అద్భుతమైన ఫామ్‌తో అదరగొట్టాడు. షార్దుల్ ఠాకూర్ నేతృత్వంలోని ముంబై జట్టుతో జరిగిన మ్యాచ్‌లో తొలి రోజున పృథ్వీ షా అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. అర్షిన్ కులకర్ణితో కలిసి మహారాష్ట్ర తరఫున ఇన్నింగ్స్ ప్రారంభించిన షా 140 బంతుల్లో సెంచరీ సాధించాడు. మరో ఎండ్‌లో కులకర్ణి కూడా సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. మొదటి వికెట్‌కు 305 పరుగులు జోడించారు.



## సీఎస్‌కే నుంచి ధోనీ అవుట్.. 2026 ఐపీఎల్?లో ఆ టీంలోకి ఎంట్రీ.

క్రికెటర్ ఎంఎస్ ధోని అంటే అందరికీ చాలా ఇష్టం. ఆయన సాధారణంగా సోషల్ మీడియాకు దూరంగా ఉంటారు. కానీ, ఇప్పుడు ఆయనకు సంబంధించిన ఒక ఫోటో ఇంటర్నెట్‌లో చాలా వైరల్ అవుతోంది. ఈ ఫోటో చూసి చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులు కాస్త కంగారు పడుతున్నారు. ఎందుకంటే ధోని ఐపీఎల్ 2026లో ఆడతారో లేదో ఇంకా ఖచ్చితంగా తెలియదు. ఈ సమయంలో ఈ ఫోటో రావడం చాలా ఊహాగానాలకు దారి తీసింది.వైరల్ అవుతున్న ఆ ఫోటో ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతున్నప్పుడు తీసినట్లు తెలుస్తోంది. ఆ ఫోటోలో ధోని నీలం రంగు జెర్సీ ధరించారు. ఆ జెర్సీపై ముంబై ఇండియన్స్ టీమ్ లోగో ఉంది. సీఎస్‌కేకు పెద్ద ప్రత్యర్థి అయిన ముంబై ఇండియన్స్ జెర్సీలో ధోనిని చూడటం అందరినీ ఆశ్చర్యపరిచింది. తన ఐపీఎల్ కెరీర్ మొత్తం దాదాపు సీఎస్‌కే కోసమే ఆడిన ధోని, ఈ ఫోటోతో సీఎస్‌కేకు దూరం అవుతారా అని కొంతమంది అభిమానులు ప్రశ్నించుకుంటున్నారు.ధోని ఎప్పుడూ పసుపు రంగు (సీఎస్‌కే) జెర్సీతోనే గుర్తింపు పొందారు. అలాంటి వ్యక్తి నీలం రంగు ఎంఐ లోగోతో కనిపించడం పెద్ద వార్తగా మారింది. 44 ఏళ్ల ధోని వచ్చే ఐపీఎల్ సీజన్ ఆడతారా లేదా అనే చర్చలు ఇప్పటికే ఉన్నాయి. ఈ ఫోటో ఆ చర్చకు మరింత ఆజ్యం పోసింది. అయితే, ఈ ఫోటో గురించి ధోని కానీ, సీఎస్‌కే కానీ, ముంబై ఇండియన్స్ టీమ్ కానీ ఇప్పటివరకు ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

ధోని 2020లో ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం ఐపీఎల్ నుంచి కూడా రిటైర్ అవుతారని అంటున్నారు. గత సీజన్‌లో ఆడిన ధోని, ఐపీఎల్ 2026 గురించి ఇంకా ఖచ్చితమైన నిర్ణయం చెప్పలేదు. తన నిర్ణయాన్ని డిసెంబర్ వరకు చెబుతానని ఆయన ఇటీవల చెప్పారు. ఈ సందిగ్ధతలోనే ముంబై ఇండియన్స్ జెర్సీ ఫోటో వైరల్ కావడం మరింత గందరగోళానికి దారి తీసింది.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..